ISALAANDHRA, VIJAYAWADA Phone No. 376

700172

# విశాలాంధ్ర

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టరు నెం. 193

నంపుటి 8 ] విజయవాడ • మే 14 1959 • గురువారం [ సంచిక 34

నేడే చూడండి!
వరలక్ష్మీ పిక్చర్స్ వారి
వీరభాస్కరుడు
రంగస్థల నటులు శ్రీ బి. సరోజాదేవి, శ్రీ బాలకృష్ణ పేకేటి
రంగస్థల నటులు శ్రీ బి. సరోజాదేవి, శ్రీ బాలకృష్ణ కన్నాంబ
రంగస్థల నటులు శ్రీ బి. సరోజాదేవి, శ్రీ బాలకృష్ణ కన్నాంబ
రచన, దర్శకత్వం, నిర్మాత, సంగీతం, కూర్పు, ఛాయాగ్రహణం, నృత్యం, పాటలు
WRICHAM

9th Triumphant Week
విజయవాడ - శ్రీ లీలామహల్‌లో
సిసిల్ బి. డిమిల్లిస్
దిటెన్ కమాండ్‌మెంట్స్
THE TEN COMMANDMENTS
రోజూ 2 ఆటలు ✻ సా॥ 6-, రాత్రి 9.45
17 వ తేదీ ఉదయం 9 గంటలకు ఆట కలదు
అన్ని ఆటలకు అన్ని తరగతుల టిక్కెట్లు లభించును.
మిత్ర, కుటుంబ సమేతముగా నేడే చూడండి

# కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం పచ్చి కులతత్వమా? ప్రజా క్షేమమా?

## శ్రీమతి ఇందిరాగాంధి ఆరోపణపై కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సూటి ప్రశ్న

### నాయర్, కేథలిక్ కుల మతవాదులతో కాంగ్రెసు మిలాఖతవుతున్నందుకు విమర్శ

తిరువనంతపురం, మే 12

కేరళలో కులతత్వాలను తమ పార్టీ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నది కాంగ్రెసుపార్టీ ముఖ్యులేనని, కమ్యూనిస్టుపార్టీ కానేకాదని, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, కాంగ్రెసు అధ్యక్షురాలైన శ్రీమతి ఇందిరాగాంధికి సమాధాన మిచ్చారు.

కేరళలో కమ్యూనిస్టులు తమ పార్టీ స్వార్థానికై కులతత్వాన్ని ఉపయోగించుకొంటున్నారని శ్రీమతి ఇందిరాగాంధి అన్నట్లు పత్రికలలో చదివి, తనకు ఆశ్చర్యం కలిగిందన్నారు.

ప్రభుత్వోద్యోగాలలో వెనుకబడిన జాతులవారికి కొన్ని ప్రత్యేక స్థానాలు కేటాయించడం అనే సమస్యపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో కాంగ్రెస్ అధ్యక్షురాలు స్పష్టం చేయాలని ఆయన కోరారు. "ఈ సమస్యలపై మా దృక్పథమేమిటో, వారి దృక్పథ మేమిటో కాంగ్రెస్‌తోను, ఇతర సంస్థలతోను చర్చించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా వుంటాము" న్నారు.

ఆయన ఇలా ప్రశ్నించారు

"వెనుకబడిన జాతులకు ప్రత్యేక స్థానాల కేటాయింపు పద్ధతిని కొనసాగించడానికి వారు (కాంగ్రెస్) అనుకూలమా లేక ప్రతికూలమా? విద్యాచట్టంలోని సెక్షన్ 11 ప్రకారం ప్రయివేట్ మేనేజ్‌మెంట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ తయారుచేసిన జాబితానుండి టీచర్లను స్కూళ్ళలో నియమించకలసివుంది. అందువల్ల వెనుకబడిన జాతులవారికి ప్రత్యేక స్థానాల కేటాయింపు సూత్రాన్ని పాటించకలసి వుంటుంది. దీనికి వారు అనుకూలమా లేక ప్రతికూలమా? కేటాయింపు సూత్రాన్ని వెంటనే రద్దు చేయాలనే నాయర్ సేవా సంఘంతో వారు ఏకీభవిస్తున్నారా? ఉపాధ్యాయులను నియమించడంలో స్కూలు మేనేజిమెంట్లకు సంపూర్ణ స్వేచ్ఛ వుండాలని కేథలిక్ చర్చివారు (ఇప్పుడు వీరితో నాయర్ సేవాసంఘంవారు కలిశారు) వాదిస్తున్నారు. ఈ వాదనను కూడ వారు అంగీకరిస్తారా?"

ఈ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ వైఖరిని కూడ శ్రీ నంబూద్రిపాద్ వివరించారు. "ప్రభుత్వోద్యోగాలకు అభ్యర్థులను ఎన్నిక చేయడంలో వారి నైపుణ్యతా, యోగ్యతలే ప్రధానంగా లెక్కించకలసివుంటుంది. అయితే ఇదే సందర్భంలో వెనుకబడిన తరగతులకు చెందిన వారికి కొన్ని ప్రత్యేక స్థానాలు కేటాయించటానికి వీలుగా ఈ సూత్రాన్ని సవరించడం ఇప్పట్లో అవసరం" అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

సాంఘికంగా అణచివేతకు బడినట్టి వెనుకబడిన తరగతుల వారికి, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యేక స్థానాల కేటాయింపు అవసరమనీ, ఈ పద్ధతి ఇంకా కొంతకాలంపాటు సాగాలని మా పార్టీ భావించింది.

ఈ సూత్రాన్ని ప్రభుత్వోద్యోగాలన్నిటికీ వర్తింపచేయాలని కమ్యూనిస్టుపార్టీ భావించింది. వైద్య కేటు పారశాలల్లోగల ఉపాధ్యాయ ఉద్యోగులకు మాత్రం ఈ సూత్రం ఎందుకు వర్తింపచేయకూడదో బోధపడడంలేదు. ఆ ఉపాధ్యాయులకు జీతం చెల్లించేది ప్రభుత్వమే.

కమ్యూనిస్టు పార్టీ విధానం ఇంత విస్పష్టంగా ఉన్నప్పుడు, మేము కులతత్వాన్ని మా పార్టీ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నామని శ్రీమతి ఇందిరా గాంధి వ్యాఖ్యానించడం సరైందికాదు.

కాంగ్రెసు నాయకులు పరస్పర విరుద్ధ కులతత్వాల శిబిరాల్లో మునిగిపోయి పరస్పరమూ కలహించుకొంటున్న పరిస్థితులల్లో, కమ్యూనిస్టు ప్రభుత్వంపై పోరాడాలనే పాటతో వారిని ఐక్యపరిచేందుకు కాంగ్రెసు పూనుకుంటోంది. కులతత్వాన్ని కాంగ్రెసువారు తమ పార్టీ ప్రయోజనాల కుపయోగించుకుంటూ, నిందను మాత్రం శ్రీమతి ఇందిరా గాంధి మా పార్టీపైన వేస్తున్నారు.

ప్రభుత్వం అవలంబిస్తూన్న విధానాన్ని కాంగ్రెసు బలపరుస్తుందా, లేక ఈ సమస్యపై యస్. యస్. యస్, కేథలిక్కు మతస్థులను బలపరుస్తుందా అని ప్రశ్నిస్తున్నా. కాంగ్రెసు మా ప్రభుత్వ విధానాలను బలపరిస్తే, బహిరంగంగానే ముందుకువచ్చి, కేథలిక్కు మతస్థులు, యస్. యస్. యస్. వారూ లేక దీనిని ఉద్యమం నష్టదాయకమనీ, దేశీయ ప్రయోజనాలకు విరుద్ధమైందనీ ప్రకటించాలి. లేదూ, మా ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించదలచుకుంటే, మా తప్పు ఏదో, మా విధానం ఎక్కడ సవరించుకోవాలో మాకు చెప్పాలి.

#### రెండావుల దూడ తంతు

ఈ సమస్యలపై కాంగ్రెసుతోనూ, ఇతరసంస్థలతోనూ చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కాని, దురదృష్టవశాత్తు, కేరళలో కాంగ్రెసు రెండావుల దూడగా వ్యవహరించాలనుకుంటూంది. కాంగ్రెసు ఒకవైపున మాకు వ్యతిరేకంగా నాయర్, కేథలిక్కుల కుల, మత వాదులను బలపరుస్తూ, మరోవైపున, వెనుకబడిన జాతుల ప్రజా బాహుళ్యానికి అసంతృప్తి కల్గించకుండా ఉండడానికై ప్రయత్నిస్తూంది.

కాంగ్రెసు నీతిబద్ధమైన విధానాన్ని చేబట్టిందని శ్రీమతి ఇందిరా గాంధి చెబుతున్న పద్ధతి ఇదేనా? లేక, కమ్యూనిస్టులను వ్యతిరేకించే ఎవరితోనైనా చేతులు కలిపే అవకాశవాద పద్ధతా కాంగ్రెసు అవలంబించేది? అని నంబూద్రిపాద్ ప్రశ్నించారు.

### ఓటర్లకు గుర్తింపు కార్డులు

న్యూఢిల్లీ, మే 12

ఎన్నికల కమిషన్ రాష్ట్రప్రభుత్వ గజెట్ ద్వారా ప్రత్యేకంగా పేర్కొన్న మునిసిపల్ ప్రాంతాల్లోని వోటర్లకు గుర్తింపు కార్డులు యివ్వబడతాయి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసేందుకు ప్రజా ప్రాతినిధ్య చట్టంలో తగు సవరణ చేయబడింది.

ఈ విషయాన్ని తెలుపుతూ నేడు ఒక అధికారప్రకటన వెలువడింది.

ఈ గుర్తింపు కార్డులో వోటరు పేరు, వయస్సు, అతని నివాసస్థలమూ, తదితర వివరాలూ వుంటాయి. ఆ గుర్తింపు కార్డుపై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సంతకం వుంటుంది. ఆ కార్డుపై ఓటరు ఫొటోకూడా వుంటుంది.

పట్టణాల్లో ఒకరికి ఐదులు మరొకరు కల్లి వోటు చేయడం పెద్ద ఎత్తున జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు వోటర్లకు గుర్తింపు కార్డులను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. మొదట కొన్ని ప్రదేశాల్లో మాత్రమే ప్రవేశపెట్టి చూస్తారు.

### అణ్వాస్త్ర పరీక్షల చర్చలు వాయిదా

జెనీవా, మే 12

"అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలను గురించి సోవియట్, అమెరికా, బ్రిటన్ ప్రతినిధుల మధ్య కొన్ని మాసాలుగా జెనీవాలో జరుగుతూన్న సమావేశాన్ని జూన్ ఎనిమిదవ తేదీవరకు వాయిదా వేశారు.

ప్రస్తుతం జెనీవాలోనే నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం కూడా జరుగుతున్నది. కాబట్టి ఈ సమావేశాన్ని వాయిదా వేయడానికి మూడు దేశాల ప్రతినిధులు అంగీకరించారు.




### రష్యా సాయంతో మందుల ఫ్యాక్టరీలు

#### నిర్వహణకై ఒక నూతన కంపెనీ స్థాపనకు భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 13

సోవియట్ సహకారంతో భారతదేశంలో నెలకొల్పనున్న అయిదు మందులఫ్యాక్టరీల నిర్వహణకుగాను త్వరలోనే ప్రభుత్వం ఒక నూతనకంపెనీని ప్రారంభించబోతున్నది.

ఈ నూతన కంపెనీకోసం 45 లక్షల రూపాయలను ఈ యేడాది బడ్జెట్‌లో ఇప్పటికే కేటాయించారు.

ఈ మందుల ఫ్యాక్టరీలను నెలకొలపడానికి సోవియటు ప్రభుత్వంతో చేసుకొన్న ఒడంబడికపై కేంద్రమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ మాస్కో వెళ్ళినప్పుడు సంతకం పెడతారు.

తృతీయ ప్రణాళికలో భారత ప్రభుత్వం ప్రారంభించదలచిన ప్రాజెక్టుల విషయంలో సోవియట్ ప్రభుత్వంతో సంప్రతించడానికి సర్దార్ స్వరణ్‌సింగ్ నాయకత్వాన భారత ఆర్థిక ప్రతినిధివర్గ మొకటి మాస్కోకు వెడుతున్న విషయం పాఠకులకు విదితమే.

ఈ మందుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ద్వితీయ ప్రణాళికా కాలం ముగిసే లోపునగానీ, తృతీయ ప్రణాళిక ఆరంభంలోగాని ప్రారంభమవుతుంది. ఈ ఫ్యాక్టరీలలో యేడాదికి 80-85 కోట్ల రూపాయల విలువగల మందులు తయారు కాగలవని అంచనా వేస్తున్నారు.

ఈఫ్యాక్టరీలను మనదేశంలో ఎక్కడెక్కడ నెలకొల్పాలన్న సమస్యను గురించి పరిశీలించడానికి ప్రణాళికా సంఘం క్రింద ఒక కమిటీని నియమించారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ విషయమై తమకు సమాచారం అందజేయవలసిందిగా అప్పుడే ఈ కమిటీ ఒక ప్రశ్నావళిని పంపించింది కూడా. (వి. వి.)

### శ్రీ సుందరయ్యగారు

#### జూన్ మొదటివారంలో స్వదేశానికి తిరిగి రావచ్చునని మాస్కోనుండి వార్త

హైద్రాబాద్, మే 13

కొంతకాలంగా సోవియట్ యూనియన్‌లో చికిత్స పొందుతున్న కమ్యూనిస్టు నాయకులు శ్రీ సుందరయ్యగారు జూన్ మొదటి వారంలో స్వదేశానికి తిరిగి రావచ్చునని అక్కడనుండి వచ్చిన వార్తనుబట్టి తెలుస్తోంది.

మార్చి 31 వ తేదీన ఆపరేషన్ జరిగిన తరువాత శ్రీ సుందరయ్యగారు ఒక నెలరోజులపాటు అపస్మారంలో వున్నారు. ఆ తరువాత ఆయనను మాస్కోకు పదహారు మైళ్ళ దూరంలో వున్న చ్వెర్నా సానిటోరియంకు పంపించారు. అక్కడ ఆయన ఆరోగ్యాన్ని క్రమంగా కోలుకొంటున్నారు. నెమ్మదిగా ఆయన బరువుకూడా పెరుగుతున్నది.

సానిటోరియంలో శ్రీ సుందరయ్యగారు పూర్తిగా విశ్రాంతి తీసుకొంటున్నారు. సానిటోరియమ్‌లోనే టెలివిజన్, సినిమాథియేటర్, మంచి గ్రంథాలయం ఒకటి, ఇంకా ఇతర సౌకర్యాలూ వున్నాయి. (వి. వి.)

వికారి నామ సంవత్సర
వైశాఖ శుద్ధ షష్టి ఉ. 8–39
పుష్యమి సా. 6–40

విశాలాంధ్ర

గురువారం 14-5-1959

## అనుచితం

రాష్ట్ర యన్. జి. వో. ల సంఘ కార్యదర్శి శ్రీరాములు గారికి ప్రభుత్వం వారంరోజుల గడువుతో బర్తరఫు నోటీసివ్వడం, కేవలం కక్షతో కూడిన చర్య.

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేతనాల సంఘ సిఫార్సులు యన్ జి వో. లకు పూర్తి నిరుత్సాహం కలిగించిన ఫలితంగా, సుమారు 2 లక్షల మంది యన్. జి. వో. లు ఫిబ్రవరి 27 న మూకుమ్మడిగా ఆఫీసులకు సెలవు చీటీలు పంపి, తమ నిరసనను తెలియజేశారు. అదే రోజున ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో జరిపిన చర్చల ఫలితంగా, యన్. జి వో. లు తమ నిరసన చర్యను ఉపసంహరించుకున్నారు కొద్ది రోజులలో యన్. జి వో. ల కోర్కెలను సానుభూతితో పరిశీలించి సమ నిర్ణయం ప్రకటించగలమని ప్రభుత్వం తెలియజేసి నందువలననే వారలా చేశారు

కాని నెలలు గడిచినా ఇంతవరకు ప్రభుత్వం తన నిర్ణయాలను ప్రకటించలేదు కీ. శే. కళా వెంకట్రావు, శ్రీ రంగారెడ్డిగార్లతో మంత్రివర్గ ఉపసంఘం ఒకటి ఈ విషయాన్ని పరిశీలించేందుకు నియమితమైంది. ఆ సంఘం ఏర్పడిన కొద్ది కాలానికే శ్రీ వెంకట్రావుగారు మరణించారు. శ్రీ రంగారెడ్డిగారు ఒక్కరే సభ్యులైనా మంత్రివర్గ ఉపసంఘం తన వేదికను తయారు చేసినట్లు తెలుస్తున్నదేగాని వివరాలు వెల్లడికాలేదు.

ఇది ఇలా ఉండగా, అకస్మాత్తుగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీరాములుగారికి బర్తరఫు నోటీసివ్వడాన్ని పట్టి చూస్తే, ఎన్. జి. వో ల కోర్కెలను సానుభూతితో పరిశీలించాలనే దృష్టికంటె ఉద్యోగులపై కసి తీర్చుకోవాలనే దృష్టితోనే ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్లు స్పష్టం.

బర్తరఫు నోటీసులో ప్రభుత్వం తెలియజేసిన కారణాలుకూడా సహేతుకమైనవి కావు. సెలవులో వుండగా ఒక యన్. జి. వో. ల సభకధ్యక్షత వహించటం, ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రసంగించటం, ఈ రెండూ, సంఘ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా జరిగినవే. ప్రభుత్వోద్యోగులందరికీ, సంఘం ఏర్పరచుకుని తమ కోర్కెలకై, ఆందోళనచేసే హక్కు ఉన్నది. ప్రతి పౌరునికీ గల ఈ ప్రాథమిక హక్కును ప్రభుత్వం గుర్తించాలి.

– గత శాసనసభ సమావేశంలో ప్రతిపక్షాలవారు మాత్రమేగాక, కాంగ్రెసు పక్షంలోని పెక్కుమందిసభ్యులు కూడ, ఎన్. జి. వో.ల కోర్కెలను సానుభూతితో పరిశీలించవలసిన ప్రభుత్వాన్ని కోరారు. కాని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వైఖరిలోమాత్రం మార్పు కానరావటంలేదు.

ఉద్యోగుల కోర్కెలను తీర్చటానికిబదులు, వారి నాయకులను ఉద్యోగాలనుండి బర్తరఫు చేయ పూనుకోవటం తప్పని సరిగా ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తికి త్రోవ తీస్తుంది. సామరస్యపూర్వకంగా పరిష్కరించవలసిన సమస్యను, కక్షతో అధికార దర్పంతో, అణచివేయాలనుకోవడం సరికాదు

ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని, శ్రీ రాములు గారిపై జారీ చేసిన బర్తరఫు నోటీసును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము.

# భారత-చైనాదేశాల మధ్య మిత్రత్వం అవిచ్ఛిన్నమైనది

## [చైనా పత్రిక వ్యాసం తరువాయి]

ప్రధాని నెహ్రూ ఏప్రిల్ 27 న లోక్‌సభలో చేసిన ప్రకటనకు సమాధానంగా చైనా "పీపుల్స్ డైలీ" పత్రిక వ్రాసిన ప్రత్యేక వ్యాసాలు కొన్ని భాగాలను పాఠకులకు నిన్ననే అందించాం. భారత – చైనాలమధ్య స్నేహ సంబంధాలు సుదృఢం కావలసిన అవసరాన్ని వివరిస్తున్న ఆ వ్యాసంలోని మిగతా భాగాలను నేడు ప్రచురిస్తున్నాం–సం.

హత్యాకాండకు, గృహదహనాలకు పూనుకున్న తిరుగుబాటు బందిపోటు దొంగలను అణచివేయడంలో టిబెటన్ ప్రజలతోపాటు ప్రజావిముక్తిసైన్యం వహించినపాత్రనెవరైనా జాతీయతిరుగుబాటును అణచివేసే ప్రయత్నంగానూ, జాతీయదురాక్రమణచర్యగానుచిత్రించగలరా?

చైనాను మిత్రదేశంగానే భావించే కొంతమందిభారతీయ మిత్రులు–పాత్రికప్రచారంవల్ల, టిబెటన్ సమాజంలోని వాస్తవిక జీవన పరిస్థితుల్ని కళ్ళారా చూడకపోవడంవల్ల, వారి పత్రికలు తరచుగా చైనా వాస్తవ విషయాల్ని పూర్తిగాప్రచురించకపోవడంవల్లకొంతకాలంపాటు చైనా పరిస్థితిని, చైనా ప్రభుత్వ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం సహజం. ఏమైనప్పటికీ మాటలకంటే వాస్తవిక విషయాలు అసలు పరిస్థితిని సుస్పష్టంగా చేయగలవు. అలానే నిజం నిలకడమీదగానూ తెలియదు. ప్రస్తుతానికి కొన్ని పొరపాటు అభిప్రాయాలలో వుండి, మమ్మల్ని యిప్పటికీ నమ్మలేకుండా వున్న భారతీయ మిత్రులు చివరికి మమ్మల్ని గూర్చి సరైన అంచనాకు వస్తాంనే మేము గాఢంగా నమ్ముతున్నాం. పరిస్థితిని అలా తాపీగా బేరీజువేసుకుని నిర్ణయానికివచ్చే వారిలో ప్రధాని నెహ్రూ కూడా వుంటారని ఆశిస్తున్నాము.

### టిబెట్ వ్యవహారాల్లో భారతదేశ జోక్యం

టిబెట్ వ్యవహారంలో భారతదేశం జోక్యం చేసుకోలేదని శ్రీ నెహ్రూ అంటున్నారు. టిబెటన్ వ్యవహారాల్లో జోక్యంకల్పించుకునేనిమిత్తం టిబెట్‌ను భారతదేశంలో కలుపుకోవాలనిగాని లేదాఅక్కడికి భారతసాయుధ సేనల్ని పంపాలనిగాని భారతప్రభుత్వం కోరుకోవడం లేదన్నంతవరకు శ్రీ నెహ్రూ వ్యాఖ్య సరైనదే. టిబెట్ చైనాలో అంతర్భాగమని, టిబెట్‌పై చైనా సార్వభౌమాధికారాన్ని చెలాయించరాదు కుండా అడ్డుపడ్డానికే ప్రయత్నిస్తున్న మాట వాస్తవమని తేలిపోయింది.

ఈ విషయంలో భారతదేశంలోని కొంతమంది రాజకీయవేత్తలు గతంలో బ్రిటిష్‌ప్రభుత్వం అవలంబించిన సంప్రదాయాన్నే అనుసరిస్తున్నారు. వీరు భూటాన్, సిక్కింలపై భారతదేశ "ఆధిపత్యాన్ని" (సుజరానిటీ) ఎలా గుర్తిస్తారో అలాగే టిబెట్‌పై చైనా "ఆధిపత్యాన్ని" మాత్రమే గుర్తిస్తారు. వీరు టిబెట్‌కు కావాలంటున్న "స్వపరిపాలన", జాతీయ ప్రాంతీయ స్వపరిపాలనకన్నా భిన్నమైనట్టిది. ఈ ప్రాంతీయ స్వపరిపాలన అనేది చైనా రాజ్యాంగంలో నిర్దిష్టంగా పేర్కొన్న బడ్డ అంశం. టిబెట్ "అర్ధ-స్వతంత్ర ప్రతిపత్తి గల్గినది. మాత్రమే నంటున్నారు. వాస్తవానికి టిబెట్ ఎన్నటికీ ఒక రాష్ట్రం గాదు. గతంలో అలా ఎన్నడూ లేదు కూడా. అది ప్రజా చైనా రిపబ్లిక్‌లోని ఒక స్వపరిపాలిత ప్రాంతం, రాజ్యాంగంలోను, న్యాయచట్టంలోనూ నిర్దేశించినట్లు టిబెటుకు మామూలు రాష్ట్రాలకంటె ఎక్కువ నిర్వహణ అధికారాలు వుంటాయి.

### అర్ధస్వాతంత్ర్య ప్రతిపత్తి కూడదు

అంతేకాని అది చైనాకుగాని, భారతదేశానికిగాని చెందిన ఆధిపత్య రాజ్యమూగాదు, రక్షిత ప్రాంతమూ కాదు; లేదా ఉభయదేశాలకు చెందిన సంయుక్త రక్షిత ప్రాంతమూకాదు; లేక చైనా – భారత దేశాల మధ్య తాకిడికి తట్టుకోడానికి వినియోగపడే ప్రాంతమూకాదు. టిబెట్‌కు ఎట్టి అర్ధస్వాతంత్ర్య ప్రతిపత్తిని కల్గించినప్పటికీ అది టిబెటన్ ప్రజలకు, చైనా ప్రజల, భారతప్రజల ప్రయోజనాలకు విఘాతంగా పరిణమిస్తుంది. అలాగే భారత – చైనాలమధ్య మిత్రత్వానికి, ప్రపంచ శాంతికి కూడా ఆ ప్రతిపత్తి విరుద్ధం. అది కేవలం టిబెటు దేశద్రోహులకు, అభివృద్ధి నిరోధకవర్గాలైన బడాబానిసయజమానుల స్వార్థప్రయోజనాలకు బాగాతోడ్పడుతుంది. విదేశీ దురాక్రమణదార్లకు, విస్తరణవాదులకు, చైనా- భారతదేశాలమధ్య విరోధాన్ని పెంచగోరే సామ్రాజ్యవాద ఎత్తుగడలు పేసేవారికి సహాయకారి కాగలదు.

ఈసమస్యపై భారతప్రభుత్వ అభిప్రాయమూ, బాధ్యతగల కొంతమంది రాజకీయ వేత్తలుచేసిన ప్రకటనదృష్ట్యా ఈవిషయాన్ని మరీ మరీ విస్పష్టంగా చెప్పడం చైనా – భారతదేశాల మధ్య మిత్రత్వాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఎంతో అవసరమని మేము భావిస్తాం.

మరికొన్ని విషయాలపై మేమూ, శ్రీ నెహ్రూ విభేదించవచ్చు. కాని ఈ విషయంలో మాత్రం ఎట్టి అభిప్రాయభేదమూ వుండనవసరం లేదని మా అభిప్రాయం.

### పరస్పర ఆరోపణలకు మూలం

భారతదేశ ఆంతరంగిక వ్యవహారాల్లో చైనా యింతవరకు ఎట్టి జోక్యమూ కల్గించుకోలేదు. చైనాపై అనేక విధరీతి ఆరోపణలు భారతదేశంలో వచ్చినప్పిక్కుటనే, వాటిని చైనా ప్రజలు ఎదుర్కొనారంభించారు.

"చైనాలోనిబాధ్యతాయుతస్థానాల్లో వున్నవారు భారతదేశంపై వ్యాఖ్యానాలు, విమర్శలు చేశారని, వాస్తవాన్ని, యుక్తాయుక్త విచక్షణను" ప్రక్కకుపెట్టి, ప్రచ్ఛన్న యుద్ధభాషను జాడారని శ్రీనెహ్రూ ఆరోపించారు. కాని భారతప్రభుత్వం చైనావ్యవహారాల్లో జోక్యం కల్పించుకున్నదన్న విమర్శమాత్రం వాస్తవమని తేలిపోయింది.

పోతే "వాస్తవాన్ని, యుక్తాయుక్త విచక్షణను ప్రక్కకు పెట్టిన" విషయం పరిశీలిద్దాం. క్రితం నెలలో కొంతమంది భారత రాజకీయ వేత్తలు, పత్రికలు, వారిప్రకటనలలో వ్యక్తిమైన భావాలను పరిశీలిస్తే అవేమాత్రమూ వాస్తవంగా వున్నట్టుగాని, యుక్తాయుక్త విచక్షణతోకూడుకున్నట్టుగాని ఎంతమాత్రమూ అవుపించదు. కొన్ని భారతీయ పత్రికలు, కొందరు రాజకీయ వేత్తలూ – చైనాను "సరికొత్త సామ్రాజ్యవాది" రూపంగాను, "సామ్రాజ్య విస్తరణ కాంక్షాపరులు" గాను చిత్రించిన విషయం అందరికీ తెలిసినదే. టిబెటులో తిరుగుబాటును చైనా అణచివేయడాన్ని "చైనిక జోక్యంగా" చిత్రించారు. ఇదంతా ప్రధానంగా ప్రచ్ఛన్న యుద్ధభావ క్రిందకురాదా?

ఈ "ప్రచ్ఛన్న యుద్ధభాష" పట్ల మేమెంతకాలంగానో ఓర్పు పట్టాం. ఎంతో నిగ్రహంతో మెలగాం. అలాగే మా దేశ పత్రికలు కూడా ఎంతో ముభావం వహించాయన్న సంగతి గుర్తుంచుకోవాలి.

మా ప్రధాని చౌ-ఎన్-లై ఏప్రిల్ 18 న జాతీయ పార్లమెంటు ద్వితీయ సమావేశంలో ప్రసంగిస్తూ చైనా – భారతదేశాల మిత్రత్వాన్ని ఎలుగెత్తి చాటుకలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసిన విషయం పాఠకులకు తెలిసినదే. కాని విచారించదగ్గ విషయమేమంటే, దీనికి బదులుగా, ఇంతలోనే దలైలామా ప్రకటనంటూ ఒకటిరాబడడమూ, దీనితో మా ప్రభుత్వంపైన, ప్రజలపైనతీవ్రమైన ఆరోపణలు చేయడమూ జరిగింది. "చూస్తూ వుంటే చేస్తూ పోయిందన్నట్లు" ఈ ఆరోపణలను యింక సహించలేక మేమూ వాటిని ఎదుర్కొడానికి ఉద్యుక్తులమైనాము. చైనాకు వ్యతిరేకంగా భారతదేశంలో చెలరేగుతున్న దుష్ప్రచారాన్ని బలపర్చడానికి గానుకొంతమంది "భావస్వాతంత్ర్యం" కావాలన్నారు.

చైనా ప్రజలకు కూడా ఈపాటి భావస్వాతంత్ర్యం వున్నదని వీరు నిమిషమాత్రం ఆలోచించలేక పోయారా?

టిబెట్ మా భూభాగం. టిబెట్ సమస్య మా ఆంతరంగిక సమస్య. ఈ సమస్య విదేశీయులకు "మానసిక ప్రతిస్పందన" కలుగచేస్తే, మా చైనా ప్రజల కెంత ప్రతిస్పందన కలగాలి?

ప్రస్తుతం కొన్ని విదేశాలలో మాపై సాగుతున్న దుష్ప్రచారం యిప్పటికే కొంత క్షీణించిపోయింది. వాస్తవానికే పైచేయి అవుతూంది. కాని ఈ దుష్ప్రచారాన్ని ఇంకా కొనసాగించాలని కొద్దిమంది చూస్తున్నారు. ఇటువంటి వారికి మేము కుండ బ్రద్దలు కొట్టినట్లుగా విషయాన్నిస్పష్టం చేస్తున్నాం. చైనాకు వ్యతిరేకంగా మీ దుష్ప్రచారాన్ని ఆపనంతకాలమూ, మేము మిమ్మల్ని మాటకు మాటగా ఎదుర్కొని తీరుతాం. మీకెంత కాలం యిది కొనసాగిస్తారో మేమూ అంతకాలాన్ని వినియోగించడానికి సిద్ధంగా వున్నాం. మీరొకవేళ మాపైకి ఇతర దేశాల్ని దాడికి పురికొల్ప సిద్ధమైతే అందుకూ మేము సిద్ధంగా వున్నాం. మాపై దుష్ప్రచారం చేయడం మీకు లంతా వచ్చినకొద్దీ వారిని ఎదుర్కొడానికి మేము సంసిద్ధంగా వున్నాం. అయితే చైనా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడానికిట్టి ప్రయత్నంచేసినా, టిబెట్ ప్రజల మతోభిప్రాయాలకు వ్యతిరేకమైన బడాబానిసయజమానుల పెత్తనాన్ని ఎట్టిబలప్రయోగంద్వారానైనా నిలబెట్టడానికి ప్రయత్నించినా – ఆ ప్రయత్నాలన్నింటికీ మీరుతిలోదకాలిచ్చుకోవలసిందే."

### భారత - చైనాల మిత్రత్వాన్ని కాంక్షించేవ్యక్తి శ్రీ నెహ్రూ

ప్రపంచంలో నేడనేకమందిటిబెట్ సమస్యనుగూర్చి విభిన్న దృక్పథాలనుండి చర్చిస్తున్నారని "పీపుల్స్ డైలీ" వ్యాసం పేర్కొన్నది. చైనా అంటే గిట్టని అనేకమందికి, ప్రధాని నెహ్రూకు చాలా భేదముందని ఈ వ్యాసంలో పేర్కొన్నారు.

"టిబెట్ సమస్యపై ఆయన (శ్రీ నెహ్రూ) మనతో ఎంతో విభేదిస్తారు. కానిమామూలుగా చూస్తే, ఆయన చైనా – భారత దేశాల మిత్రత్వాన్నికాంక్షించే వ్యక్తి. ఈ విషయంలో మాకెట్టి అనుమానాలులేవు. మే ము ప్రధాని నెహ్రూ విమర్శల కింత వివరమైన సమాధానాలిస్తున్నామంటే, ఉభయ దేశాలమధ్య ఏర్పడ్డ విభేదాలు తొలగిపోయి, వివాదం పరిష్కారమవుతుందనే గాఢ విశ్వాసంతోనే.

"ఒకోప్పుడు వాదం అనేది కాస్త కఠినంగా వుండొచ్చు. అదైనా మా మాతృదేశం యొక్క, టిబెట్ ప్రజల యొక్క ప్రధాన ప్రయోజనాలు ఈ సమస్యలో యిమిడి వుండడంవల్లనే. అయినప్పటికీ మా వాదనవల్ల ఉభయ దేశాల ప్రజలమధ్య పరస్పర అవగాహనకు దోహదంచేసి, మన ఉభయదేశాల ప్రజల, ప్రభుత్వాలకుమధ్య మిత్రత్వం నెలకొంటుందనేఆశిస్తున్నాం. ప్రధాని నెహ్రూ చైనా ప్రజలపట్ల నిష్కాపట్యంతో, గంభీర భావంతోచెప్పిన స్నేహపూర్వక మాటలతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాం.

టిబెట్‌లో జోక్యానికి సంబంధించిన మాటలు, చేతలు భారతదేశంలోనిలిచిపోయినవెంటనే, ప్రస్తుత వాదంముగిసిపోతుంది. చైనాభారతదేశ వ్యవహారాల్లో ఎన్నడూ జోక్యం కల్పించుకోలేదు; ఇకముందెన్నడూ కల్పించుకోబోదు.

భారతదేశ రక్షణ విషయమై అందోళన చెందుతున్న భారతీయ దేశభిమానులందరికీ మేమొక హామీ యివ్వగోరుకున్నాం. చైనాలోని బహుజాతుల ప్రజల సమిష్టి కుటుంబంలో ప్రజాతంత్ర అభ్యుదయ టిబెట్ స్వపరిపాలితప్రాంతం ఒక సభ్యరాజ్యం. ఇది చైనా-భారత దేశాలమధ్య స్నేహ సంబంధాలు సుస్థిరమై, అభివృద్ధి చెందడానికి ఎంతో అవసరమైన ఒక అంశం. టిబెట్ ఎన్నటికీ భారత రిపబ్లిక్‌కు "విపత్తు" తెచ్చిపెట్టదు.

శాంతియుత, సుహృద్భావ సిద్ధాంత ప్రాతిపదికగల పొరుగుదేశమైన సోషలిస్టు చైనా అవిచ్ఛిన్నమైనది. దాదాపు 110 కోట్ల జనాభాగల మన ఉభయదేశాల మిత్రత్వము హిమాలయ పర్వతాలకు వలెనే అవిచ్ఛిన్నమైనదీను.

చైనాప్రజలకు వలెనే, భారత ప్రజలు కూడా చైనా – భారత సంబంధాలు పెంపొందడానికే ఎల్లప్పుడూ తోడ్పడుతూ వచ్చారు. ప్రస్తుతం ఉభయ దేశాలమధ్య సంబంధాలను చెడగొడుతున్న దుష్ప్రచారాన్ని గురించి, వాస్తవ విషయాలను గ్రహించి త్వరలోనే అధిక సంఖ్యాక భారత మహా ప్రజలూ, ఉభయదేశాల్లో ఇందుకు సంబంధించిన మిత్రులంతా కలసి సమిష్టిప్రయత్నద్వారా ఈ దుష్ప్రచారాన్ని తుత్తునియలు చేయగలరనే మా గాఢ నమ్మకం. చైనా – భారతదేశాలు, ఉభయ దేశాల ప్రజలూ శాంతియుత నిర్మాణ కార్యక్రమంలో తమ స్నేహసహకారాల్ని కొనసాగించగలరని, ఆసియాలోను, ప్రపంచంలోను శాంతి స్థాపనకై భుజం భుజం కలిపి పోరాడగలరని మేముగాఢంగావిశ్వసిస్తున్నాం.

విదేశాంగమంత్రుల సభ :

# జెక్కు, పోలెండు దేశాలకుప్రాతినిధ్యం

## అత్యవసరమని రెండోరోజు సమావేశంలో రష్యా ప్రతిపాదన

జెనీవా, మే 12

జెనీవాలో నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల చర్చలు నేడు తిరిగి ప్రారంభమయాయి. నేటి సమావేశానికి సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమికో అధ్యక్షత వహించారు. ఈ విదేశాంగ మంత్రుల సమావేశంలో పోలెండు, జెకోస్లోవేకియా దేశాలుకూడా పాల్గొనాలని సోవియట్ చేసిన ప్రతిపాదనపై తర్జనభర్జనలు సాగాయి.

ఈసమావేశంలో పోలెండు, జెకోస్లోవేకియా దేశాలు కూడా పాల్గొనాలనే విషయాన్ని తక్కిన సమస్యలకన్నా ముందుగా చర్చించాలని గ్రోమికో ప్రతిపాదించారని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది.

జర్మనీతో శాంతిసంధి సమస్యతో సహా, జర్మనీకి సంబంధించిన సమస్యలన్నిటిని గురించీ చర్చించేందుకు జరిగే సమావేశంలో ఈ రెండు దేశాలూ కూడా పాల్గొనాలనేది మొదటినుండీ సోవియట్ దృఢాభిప్రాయమని గ్రోమికో వివరించారు.

పోలెండు, జెకోస్లోవేకియా దేశాలు కూడా పాల్గొనాలనేది నట్టి నిర్వహణ వ్యవహారాలకు సంబంధించినవిషయం మాత్రమే కాదనీ, అది చాల రాజకీయ ప్రాముఖ్యంగల విషయమనీ ఆయన అన్నారు.

### పోలెండు - జెకోస్లోవేకియాలకు గల హక్కు

గ్రోమికో ఇంకా ఈ దిగువ అంశాలను తెలిపారు :

ఈ సమావేశంలో ఈ రెండుదేశాలే ఎందుకు పాల్గొనాలి అన్న ప్రశ్న రావచ్చు. జర్మనీసమస్య శాంతియుతి పరిష్కారంపట్ల ఆసక్తిగల దేశాలూ, పశ్చిమ బెర్లిన్‌లో పరిస్థితులు మెరుగవాలని వాంఛిస్తున్న దేశాలూ, ఇంకా అనేకం ఉన్నమాట వాస్తవమే.

అయితే, జర్మనీ గురించిన సమస్యల పరిష్కారానికై జరిగే సన్నాహాల్లో ఈ దశలో పాల్గొనేందుకు ఏ దేశాలకు అత్యధికమైన హక్కు ఉన్నది అని అడిగితే, నాలుగు అగ్రరాజ్యాలూ, ఉభయజర్మనీలతోపాటు ఆ హక్కు ఉన్నది పోలెండు, జెకోస్లోవేకియా దేశాలకు మాత్రమే అని అనడానికి ఏలాంటి సందేహమూలేదు.

రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీ హిట్లరు దురాక్రమణకు మొట్టమొదట గురిఅయినది ఈ రెండుదేశాలే అన్న విషయాన్ని జ్ఞాపకం చేసుకుంటే చాలు ఈ విషయం స్పష్టమవుతుంది.

తక్కిన దేశాలకన్నా ఎక్కువకాలం యుద్ధజ్వాలలనూ, నాజీ హిట్లరుసేనల దురాక్రమణ భీభత్సాన్నీ అనుభవించినవి కూడా ఆ రెండుదేశాలే. ఆ రెండు దేశాల్లోనూ హిట్లరు మారణయంత్రాలు మరీ భయంకరమయిన చిహ్నాలను విడిచి పోయాయి. అందుచేత ఈ సమావేశంలో ఈరెండు దేశాలకూ అగ్రరాజ్యాలతో సరిసమాన ప్రాతినిధ్యం ఉండాలన్నారు.

ఆ రెండు దేశాలకూ ప్రేక్షకహోదాలో మాత్రమే ప్రాతినిధ్యం ఇవ్వాలన్న వాదనను గ్రోమికో ఖండితంగా నిరాకరించారు. "హిట్లరు దురాక్రమణ సేనలను ప్రతిఘటించిపోరాడుతూన్న కష్టకాలంలో పోలెండు, జెకోస్లోవేకియా దేశాలప్రజలు ప్రేక్షకులుగా మాత్రమే కూర్చున్నారా" అని గ్రోమికో ప్రశ్నించారు.

సోవియట్ ప్రతిపాదనను పశ్చిమ దేశాల విదేశాంగ మంత్రులు ముగ్గురూ వ్యతిరేకించారు. ఈ సమావేశంలో సభ్యత్వం ప్రసక్తికి లేకుండా, సరాసరి జర్మనీ సమస్యలపై చర్చను ప్రారంభించాలని అమెరికా విదేశాంగమంత్రి క్రిస్టియన్ హెర్టర్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్, ఫ్రెంచి విదేశాంగమంత్రి మారిస్ కౌవ్ డి మూర్విల్లా ముగ్గురూ ఏకకంఠంతో వాదించారు.

జర్మనీ సమస్య విషయంలో ప్రధాన బాధ్యత నాలుగు అగ్రరాజ్యాలదే గనుక సమావేశంలో సభ్యత్వాన్ని ఆ నాలుగింటికే పరిమితం చేసి ముందుముందు అవసరమనుకున్నప్పుడు ఇతర దేశాలను పిలవవచ్చునని అమెరికా విదేశాంగమంత్రి వాదించారు. ఇలాంటి సమస్యలు తెచ్చిపెట్టి అసలు చర్చలను ఆలస్యం చేయకూడదన్నారు.

నేటి సమావేశం గంటన్నరసేపు జరిగింది. ప్రాతినిధ్యం సమస్యపై ఏలాంటి అంగీకారమూ కుదరలేదు. చర్చ లేపటికి వాయిదా పడింది.

# సైకిల్, కుట్టుమిషన్ పరిశ్రమల నిర్మాణం

## ఆంధ్రలోని లఘు పారిశ్రామికులకు కేంద్ర మంత్రి శ్రీ మనూభాయిషా సలహా

హైద్రాబాద్, మే 12

మధ్యతరగతి, లఘుపారిశ్రామిక వేత్తలు కేవలం వినిమయం సరుకుల నుత్పత్తిచేసే పరిశ్రమలను నెలకొల్పడమే కాకుండా, సైకిళ్ళను, కుట్టుమిషన్లను తయారుచేసే మధ్యరకం లఘు పరిశ్రమల్నికూడా నెలకొల్పడం అవసరమని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయి షా నేడిక్కడ ఆంధ్ర వాణిజ్యమండలివారి సన్మానపత్రానికి సమాధానం చెపుతూ సలహాయిచ్చారు.

రాష్ట్రంలోని ప్రతీ ప్రధాన పట్టణంలోనూ పేపర్, పంచదార, కాగితాల పరిశ్రమలను నెలకొల్పడానికి రాష్ట్రంలోని వ్యాపారులందరూ ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాగితం పరిశ్రమనుగూర్చి మాట్లాడుతూ శ్రీ షా జపాన్ దేశంలో ప్రతి సరి కాగితం ఉత్పత్తి 30 పౌండ్లుంటే మన భారతదేశంలో 1. 2 పౌండులేనని తెలియజేశారు. కాగితం పరిశ్రమ మొత్తం ఉత్పత్తిలో 80 శాతం లఘు పరిశ్రమలద్వారా ఉత్పత్తి అయినదేనని ఆయన పేర్కొన్నారు.

5 నుండి 10 టన్నుల కాగితంమేరకు ఉత్పత్తి చేయగల లఘుకాగితం పరిశ్రమలను నెలకొల్పవలసిందిగా మంత్రి రాష్ట్రంలోని వ్యాపారవర్గాలకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంనుండి తగు సహాయం లభిస్తుందనికూడా ఆయనహామీయిచ్చారు.

### పంచదార పరిశ్రమ

పంచదార పరిశ్రమను గూర్చి మాట్లాడుతూ, ఆంధ్రదేశంలో చెరకు ఎకరా పంట దక్షిణాది అంతటిలోకీ హెచ్చు అని శ్రీ షా పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో నాలుగు సహకార పంచదార మిల్లుల నిర్మాణానికి అనుమతి నిచ్చిందన్నారు. పంచదార మిల్లులఅభివృద్ధికి యింకెంతో అవకాశాలున్నాయన్నారు.

పరిశ్రమల నిర్మాణానికి తగు ఆర్థిక సహాయం లభించే విధానాలనుగూర్చి పరిశీలించేందుకు వాణిజ్యమండలివారు "సాంకేతిక నిర్వహణసంస్థ"నొకదాన్ని నెలకొల్పాలని శ్రీ షా సూచించారు.

నివాదగ్రస్తమైన అభివృద్ధి పన్నుతగ్గించ బడుతుందనీ, తగాదాల సంప్రతింపుల ద్వారా పరిష్కారం చేస్తామనీ మార్చి 20 వ తేదీన పంజాబు ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు. ఈ వాగ్దానాన్ని ఆధారం చేసుకొని ఆందోళనను ఉపసంహరించుకోవలసిందిగా రైతులకు అఖిలభారత కిసాన్ సభ సలహా యిచ్చింది. కాని సత్యాగ్రహాన్ని విరమించిన తరువాత అందరూ ఆశించినట్లుగా ప్రభుత్వం తన వాగ్దానాన్ని నెరవేర్చలేదు. ఇంకా అనేకమంది సత్యాగ్రహులు జైళ్ళనుండి విడుదల చేయబడనేలేదు. పైపెచ్చు నిర్బంధ విధానం తీవ్రతరం చేయబడింది. వీటన్నింటికీ మించి పంజాబు ప్రభుత్వం అంతకుముందు నిరంకుశంగా నిర్ణయించిన రేటులోనే అభివృద్ధి పన్నును ముందుగానే వసూలుచేయడం ప్రారంభించింది.

అందువల్ల పంజాబ్ కిసాన్ సభతో ఈసమస్యపై తిరిగి ప్రభుత్వం సంప్రతింపులకొనసాగించాలని కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం తన తీర్మానంలో కోరింది. తుది పరిష్కారం అత్యంతవరకూ అభివృద్ధి పన్ను వసూళ్ళను నిలిపివేయాలని కోరింది. సత్యాగ్రహులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలనీ, ఇంకనుముందు వసూలుచేసిన జరిమానాలను వాపసు యివ్వాలని తన తీర్మానంలో కోరింది.

## లక్ష్మీనరసింహ దేవాలయ కొండపై గ్రామీణ చికిత్సాకేంద్రం

హైద్రాబాద్, మే 11

యాత్రీకుల సౌకర్యార్థం నల్లగొండ జిల్లాలోని యాదగిరి గట్టుకట్టబడ్డున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కొండపైన గ్రామీణ చికిత్సా కేంద్రాన్ని నెలకొల్పాలన్న ప్రతిపాదనను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది. (వి. వి.)

## ఎం. బి. బి. యస్. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 11

1959 ఏప్రిల్ – మే నెలల్లో జరిగిన ఆంధ్రయూనివర్సిటీ పరీక్షల్లోఈక్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

### మొదటి సంవత్సరం ఎం. బి. బి. యస్.

1 వ పార్టు; కెమిస్ట్రీ (ఆర్గానిక్, ఫిజికల్)

654 56 57 58 59 60 61 62 64 65 66 67 68 69 72 73 75 76 78 79 81 82 83 84 85 86 87 88 90 91 92 93 94 95 96 97 98 700 01 02 03 05 06 07.

ఈ క్రింది నంబర్లుగలవారి ఫలితాలు తర్వాత ప్రకటిస్తాము : 655 670 671 674 677 680 699.

### ఎం. డి. (డిగ్రీపరీక్ష)

బ్రాంచి 2 — ఎ. (పాథాలజీ, బాక్టీరియాలజీతో సహా)

661 మాత్రమే.

బ్రాంచి 2—బి. (బాక్టీరియాలజీ, పాథాలజీతోసహా) ఎవరూ లేరు.

# పంజాబ్ ముఖ్యమంత్రి వాగ్దాన భంగం

## భారతకమ్యూనిస్టుపార్టీకార్యవర్గంవిమర్శ

న్యూఢిల్లీ, మే 12

అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా అఖిలభారత కిసాన్ సభ సాగించిన ఉద్యమం సందర్భంలో పంజాబు ప్రభుత్వం వాగ్దానభంగం చేసినందుకు నిరసించుతూ భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడొక తీర్మానం చేసింది.

నాలుగు రోజులుగా జరుగుతున్న కార్యవర్గ సమావేశం నేటితో ముగిసింది.

## గుంటూరులో వ్యాయామ ప్రదర్శన

### ఆంధ్ర ట్రేడ్‌యూనియన్ మహాసభ సందర్భంలో

గుంటూరు, మే 12

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు మహాసభ సందర్భంలో మే 15 వ తేదీన గుంటూరులోని స్వరాజ్య మైదాన్‌లో జరుగు బహిరంగ సభలో ప్రఖ్యాత కామెడీ లిట్టెలు శ్రీ కామినేని ఈశ్వరరావుగారి వ్యాయామ ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినాయి.

## కొచ్చిన్‌లో నౌకా నిర్మాణ కర్మాగారం

### ప్రధానమంత్రివద్దకు రాయబారం

న్యూఢిల్లీ, మే 12

మనదేశంలో నెలకొల్పదలచిన రెండో నౌకానిర్మాణ కర్మాగారాన్ని బ్రిటిషు నిపుణుల సిఫార్సుమేరకు కొచ్చిన్‌లో నేస్థాపించాలని కేరళ ప్రతినిధివర్గం ఒకటి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు నేడు విజ్ఞప్తి చేసింది.

ప్రతినిధివర్గ సభ్య

### రెడీ స్టాకు

కిర్లోస్కర్ స్లిడ్‌రింగ్ స్క్రీన్ ప్రొటెక్టెడ్ ఎస్/3/400/440 ఎలెక్ట్రిక్ మోటార్లు స్టార్టర్లు లేకుండానూ, స్టార్టర్లతోనూ 15 HP/1450 RPM. 15/960. 20/960. 20/1450. 30 960. 40/960. 50/960. 50/1450. 55/960. 60/1450. 65/1450 & 75/1450 మరియు అన్ని కెపానిటీస్‌లోను ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్లు లభించును బాస్పు నెం 62. C/o 'విశాలాంధ్ర'. విజయవాడ-2 ను కాంటాక్టు చేయండి


### టెండరు ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా పెనుమంట్ర పంచాయితీకి యీ క్రింద వ్రాయబడిన వాటిని సప్లయి చేయుటకు సీలుచేయబడిన టెండర్లు ది 22-5-1959 వ తేదీ గ. 4-0 ల వరకు తీసుకొనబడును. వివరములు ఆఫీసుపనిగంటలలో తెలుసుకొనవచ్చును.

1. రోజ్‌వుడ్ కుషన్ స్ప్రింగు సీట్సుకుర్చీలు 12.
2. రోజ్‌వుడ్ టేబిల్సు 2.
3. రోజ్‌వుడ్ టెస్టుఆఫ్ డ్రాయరు 1 (ర మెల్లులు గలది)

కట్టలసిన డిపాజిట్టు రు 50-00

ఎ జి. జాన్.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
పెనుమంట్ర, 11-5-59

### టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కొండపర్రు పంచాయితీ ఏరియాలో ఈ క్రింది రోడ్లు క్వారీ రబ్బిషు రోడ్లు వేయుటకు ది 23-5-59 వ తేదీ మధ్యాహ్నము 2 గంటలకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ఫారములు ఆదేరోజు సా. 4 గం. తెరువబడును. ప్రతి టెండరుదారు ఎస్టిమేటు మొత్తములో రూ 100 కి రూ 5/-ల వంతున డిపాజిట్టు కట్ట వలయును కారణము తెలుపకయే పంచాయితీవారు ఏ ఒక్క టెండరునైన లేక అన్ని టెండర్లనైనను నిరాకరించుటకు హక్కు కల్గియున్నారు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చు.

పని వివరము క్వార్రీ రబ్బిషు రోడ్లు వేయుట.

ఎస్టిమేటు . ౯ రోడ్లు.
ఎస్టిమేటు మొత్తం . రూ 2415-/
డిపాజిట్టు రూ 125/-

మున్నంగి కుటుంబరెడ్డి,
ప్రసిడెంటు, పంచాయతీబోర్డు,
కొండపర్రు,
12-5-59.

### ప్రకటన

కృష్ణాజిల్లా తిరువూరు గ్రామ పంచాయితీలో చేయించవలసిన (1) మెటల్ రోడ్లు (2) రోడ్లకు రిపైనింగు గోడలు (3) ఆఫీసు ఫర్నిచరు చేయుటకు టెండర్లున్నూ, 1959-60 సం॥ నకు పంచాయితీ తాలూకు పెట్రోమాక్సు లైట్లు కంట్రాక్టు పేపర్‌మీద వెలిగించుటకున్నూ, 1959-60 సం॥ నకు పంచాయితీ రబ్బిషు క్వార్రీలో తోలుటకు ఎద్దు, మనిషి సప్లయి చేయుటకున్నూ, మరియు పంచాయితీ తాలూకు పాత వీధి లైట్లు సామానులు వగైరాలు వేలం వేయుదుర ది 25-5-59 తేదీ సాయంకాలము 4 గంటలలోపల సీలు వేసిన టెండర్లు, కొటేషనులు తిరువూరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి తీసుకొనబడును. యినీషియల్ డిపాజిట్టు చెల్లించి రశీదుపొంది, సదరు టెండరువకు రశీదు జత పర్చవలెను. సదరు టెండర్లు, కొటేషనులు ఆదేరోజు సాయంత్రము 4-30 గంటలకు తెరువబడును.

మరా (1) టెండర్లు వేదీగాని, అంతకుపూర్వముగాని పంచాయితీ ఆఫీసులో రు 5-00లు జమకట్టి కంట్రాక్టరుగా రిజిష్టరు చేయించుకున్నవారే, టెండరుగాని, కొటేషనుగాని దాఖలు చేయవలెను.

(2) ఎస్టిమేట్ల వివరముల యావత్తు సమాచారము పంచాయితీ ఆఫీసు పని చేయుకాలములో తెలుసుకొనవలెను.

(సం.) కె. సత్యనారాయణ,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.
పంచాయితీఆఫీసు, తిరువూరు 11-5-59.


*Now in the Press!*

PPH PUBLICATION

**TIBET QUESTION**

Probable Price: 75 Np.

- SEND YOUR ORDERS IMMEDIATELY!

Visalandhra Publishing House, Vizianagaram


## లఘు పరిశ్రమలకు 5 కోట్ల రూపాయల వరకు బయానా

హైద్రాబాద్, మే 12

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోగల వివిధ లఘు పరిశ్రమలకు ఈ సంవత్సరాంతానికి దాదాపు అయిదుకోట్ల రూపాయల దాకా బయానా ఇవ్వగలదని నేడిక్కడ అఖిలభారత లఘు పరిశ్రమల బోర్డు సమావేశంలో వెల్లడించబడింది.

## రేడియో

శుక్రవారం, మే 15

### విజయవాడ

ఉదయం 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని; 7-0 తెలుగు వార్తలు, 7-15 ఎమ్ సీతారామాంజనేయులు, 7-40 గాంధీ చర్చ, 8-0 ఆం. వా, మధ్యాహ్నం 12-30 జి. కె. సుబ్రహ్మణ్యం 1-0 కార్మికులకు, 1-30 లలితసంగీతం, 1-50 తెలుగు వార్తలు, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-30 డి. కె పట్టమ్మాళ్, 9-0 ఆం. వా, 9 15 ఘంటారావం (నాటిక) రచన అమరేంద్ర, 9-30 లలిత సంగీతం, 9-50 జి. కె. సుబ్రహ్మణ్యం 10-30 సమాప్తి.

### హైద్రాబాద్ - బి

ఉదయం 6-30 సుప్రభాత్, మధ్యాహ్నం 12-30 ఎమ్. సీతారామాంజనేయులు, 1-0 కార్మికులకు, 1-50 తెలుగు వార్తలు, 2-0 వీణ, 2-10 వీణ, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-30 (హైద్రాబాద్ ఎకరె) 9-15 విజయవాడనుండి కిలె, 9-30 క్యూరీ ప్రసంగం, 10-30 సమాప్తి.

## బజారు ధరలు

విజయవాడ, మే 13

[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

| | | |
|---|---|---|
| **బంగారం ధరలు** | | |
| కేలిమి: పాత్ర | 120 | 0 0 |
| మూస | 119 | 0 0 |
| కుపరను | 79 | 0 0 |
| కొండి: 100 తులములు | 200 | 0 0 |
| తులము | 2 | 1 0 |
| **ధాన్యం ధరలు** | | |
| 24 నెంబరు రు | 29 | 0 0 |
| దంకసన్నాలు | 26 | 8 0 |
| 12 నెంబరు | 25 | 12 0 |
| అక్కుర్లు | 24 | 12 0 |
| కుమలు | 25 | 8 0 |
| **బియ్యం ధరలు** | | |
| 24 నెంబరు రు. | 68 | 0 0 |
| దంకసన్నాలు | 63 | 0 0 |
| 12 నెంబరు | 60 | 0 0 |
| అక్కుర్లు | 58 | 0 0 |
| కుమలు | 60 | 0 0 |
| **అపరాల ధరలు** | | |
| మినుములు 240 తూ | 58 | 0 0 |
| కందులు | 51/- 56 | 0 0 |
| పల్లపెసలు | 58 | 0 0 |
| రచ్చపెసలు 23) | 58 | 0 0 |
| రచ్చపెసలు (పెట్టవి) | 55/- 60 | 0 0 |
| శెనగలు పశలాలి | 47 | 0 0 |
| ,, (పంజాబ్) | 89 | 0 0 |
| పనియాలు 26కంచాలు | 50/- 55 | 0 0 |
| ఉలవలు | 38/- 44 | 0 0 |
| ఆముదాలు | 44 | 8 0 |
| పంచదార (పుయ్యూరు) | 114 | 0 0 |
| గొబ్బరినూనె డబ్బా | 87 | 4 0 |
| కొల్లంలి మణుగు | 8-8-0 9 | 12 0 |
| తెల్లంగు మణుగు | 5-0-0 9 | 4 0 |
| మిర్చి ,, | 18-0-0 25 | 0 0 |
| పీరకల్లి ,, | 1-6-0 1 | 10 0 |
| బెంకపండు ,, | 7-0-0 12 | 0 0 |
| తువ్వులనూనె ,, | 85 | 8 0 |
| కేరళనగపప్పు 177 తూ | | |
| శద్దయ్యపేట | 69 | 8 0 |
| కోదాడ | 71 | 0 0 |
| ఊరె మణుగు | 19 | 8 0 |
| కేజీ 160 పౌనులు | 28 | 2 0 |
| గొబ్బరికాయలు 1000 మద్రాసు | 232/- | |
| పంచులు 100 | 93 | 8 0 |
| జీలకర్ర | 87 | 0 0 |
| కవుడు రెండవ పట్టు | 12 | 0 0 |
| మూడవ పట్టు | 13 | 8 0 |

## ఆంధ్రప్రభ యంత్రాలను తరలించరాదని మద్రాసు హైకోర్టు ఉత్తర్వు

మద్రాసు, మే 12

ఎక్స్‌ప్రెస్‌గ్రూపు పత్రికల యజమాని రామనాథ గోయంకా మద్రాసు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్లు తేలేవరకూ, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు ఆవరణలోగల ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ యంత్రపరికరాలను అక్కడనుంచి తరలింపకుండా ఆపు చేయాలని మద్రాసు హైకోర్టు నేడు ఉత్తర్వులు జారీచేసింది.

అలా తరలించాలనుకున్నప్పుడు, కోర్టువారి ఉత్తర్వుల కొరకు యజమాని దాఖలుచేసుకొనవచ్చునని హైకోర్టు ఉత్తర్వులో ఉంది

హైకోర్టు శెలవు కాలపు న్యాయమూర్తి శ్రీ యస్. రామచంద్ర అయ్యర్ ఈ ఉత్తర్వును జారీచేశారు. లోగడ మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను నిల్వివేయాలంటూ, యజమాని లోగడ పిటీషను దాఖలు చేసుకున్నాడు. దానిపై, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు జరుపకుండా తాత్కాలికంగా నిల్వివేయాలని హైకోర్టు జారీచేసిన ఉత్తర్వు యథాతథంగానే వుంది.

యజమాని మనియార్డరుద్వారాగాని, చెక్కులద్వారా గాని, సిబ్బందికి పంపానని చెబుతూన్న డబ్బును, వారి హక్కులకూ, బాదనలకూ ఎట్టి భంగమూ కలుగకుండా ఎక్స్‌ప్రెస్ గ్రూపు పత్రికల సిబ్బందివారు తీసుకోవలసిందని న్యాయమూర్తి ఉత్తర్వులు జారీచేశారు

ఈ వివాదంలో సిబ్బంది గెల్చే పక్షంలో ఆ తీసుకున్న డబ్బు వారి జీతాలు, వేతనాలక్రింద పరిగణింపబడుతుంది. ఒకవేళ ఈ తగాయిదాలో యజమాని నెగ్గితే, మూసివేత పరిహారం క్రిందనూ, సెలవు వేతనాలబకాయిల క్రిందనూపరిగణింపబడుతుందని న్యాయమూర్తి ఉత్తర్వులో తెలిపారు.

ఎక్స్‌ప్రెస్ గ్రూపు పత్రికల యజమాని, మద్రాసు ప్రభుత్వం జారీచేసిన రెండు ఉత్తర్వులపైన దాఖలు చేసుకున్న రెండు రిట్ పిటీషన్లను, సెలవుల అనంతరం జూలై 8 వ వారానికి విచారణకు వాయిదా వేశారు.

## ఆంధ్ర హైకోర్టులో రిట్ పిటిషన్

హైద్రాబాద్, మే 12

ఆంధ్రప్రదేశ్ కంపెనీల రిజిస్ట్రారు, ఆంధ్రప్రభ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి మంజూరు చేసిన రిజిస్ట్రేషను సర్టిఫికేటును రద్దుచేస్తూగాని, చెల్లకుండా చేస్తూగాని ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా, హైద్రాబాద్ ఆంధ్రప్రభ విలేఖరి శ్రీ టి. వి. కృష్ణ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ దాఖలు చేశారు.

టి. వి. కృష్ణగారు దాఖలు చేసిన రిట్ పిటీషను నేడు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మునికన్నయ్యగారి లెంచికి విచారణకు వచ్చింది.

ఈ రిట్ పిటీషను విచారణ తేలేవరకూ, విజయవాడ నుండి ఆంధ్రప్రభ దినపత్రికను మొదటి ప్రతివాది అయిన ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రచురించకుండా ఉండేటట్లు కోర్టువారు ఉత్తర్వును జారీ చేయాలని టి. వి కృష్ణగారు కోరారు.

ఎక్స్‌ప్రెస్ వార్తాపత్రికల కంపెనీ ఆర్థికంగా సౌష్టవంగానే వుంది. అటువంటప్పుడు తన హక్కులను ఆంధ్రప్రభ ప్రైవేట్ కంపెనీకి దఖలుచేయవలసిన అవసరం ఏ మాత్రం లేదని శ్రీ టి. వి. కృష్ణ వాదిస్తున్నారు.

పాత్రికేయుల వేతనాలకమిటీ చేయబోయే నిర్ణయాలను తప్పించుకునేందుకూ, పొర్లమెంటు ఆమోదించిన శాసనాలను భంగపరిచేందుకూ గోయంకా ఈ పనిచేస్తున్నారన్నారు

న్యాయమూర్తి ఆంధ్రప్రభ ప్రయివేటు కంపెనీకి, కంపెనీల రిజిస్ట్రారుకు, ప్రభుత్వ న్యాయవాదికి, నోటీసులు జారీచేస్తూ, పిటీషన్ విచారణను యీ నెల 19 వ తేదీకి వాయిదా వేశారు.

## శ్రీనార్ల వెంకటేశ్వరరావుగారి ప్రకటన

మద్రాసు, మే 12

ఆంధ్రప్రభ ఎడిటర్ శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు యీక్రింది ప్రకటన చేశారు.

"మద్రాసులోని ఎక్స్‌ప్రెస్ వార్తాపత్రికల కంపెనీలో పనిచేస్తున్న పత్రికా రచయితలు, ప్రెస్ కార్మికుల కోర్కెలు పూర్తిగా న్యాయసమ్మతమైనవని నేను మనస్ఫూర్తిగా భావిస్తున్నాను ఎక్స్‌ప్రెస్ పత్రికల సిబ్బంది సమ్మె ప్రారంభించడానికి ముందు రోజు (ఏప్రిల్ 26 వ తేదీ) సాయంత్రం 7 గంటలకు ఆ కంపెనీ యజమాని కుమారుడు, ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ కంపెనీలోను, "ఆంధ్రప్రభ, ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ" కంపెనీలోను డైరెక్టరయిన శ్రీ భగవాన్‌దాస్ గోయంకా టెలిఫోనులో నన్ను పిలిచి, మర్నాడు సమ్మె జరుగవచ్చునని, కాగా ఆ రాత్రియే మరుసటి తేదీలో కనీసం నాలుగు పేజీల పత్రికనైనా ప్రచురించవలసిందని కోరారు. నేను పాతికిబ్బందితో తప్ప కొత్త సిబ్బందితో పనిచేయనని, సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి సహకరించనని స్పష్టంగా చెప్పాను.

"మరుసాడు (ఏప్రిల్ 27) సాయంత్రం 10 నిమిషాలలో సమ్మె ప్రారంభం కానున్నదనగా శ్రీ రామనాథ్ గోయంకా టెలిఫోన్‌లో నన్ను పిలిచారు. నేను ఆయనతో కూడా ఆయన కుమారునితో చెప్పిన మాటలనే చెప్పాను. తరవాత సమ్మె ప్రారంభమైంది.

"ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపరు కంపెనీ యజమానుల ఉద్దేశ్యాలను గురించి, వారి ఎత్తుగడలను గురించి వర్కర్లు, వర్కింగ్ జర్నలిస్టులు భయ సందేహాలు కలిగిఉండడం సహేతుకమైనదేనని, మేనేజిమెంటు వారి తదుపరి చర్యలవల్ల స్పష్టమైంది. కంపెనీని మూసివేస్తున్నామని చెప్పి యజమానులు వర్కర్లకు, వర్కింగ్ జర్నలిస్టులకు నష్టపరిహారాన్ని, గ్రాట్యూటీ మున్నగునవాటిని చెల్లించడంలో 1946 ఆగస్టు నుంచియే లెక్కలు కట్టి చెక్కులు, మనియార్డర్లు, పంపారు. ఈ సిబ్బందిలో చాలామంది 1932 లో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" శ్రీ రామనాథ్ గోయంకా ఆధిపత్యం కిందకు వచ్చినప్పటినుండి, 1938 లో "ఆంధ్రప్రభ" ప్రారంభించబడినప్పటినుంచి పనిచేస్తున్నవారు కలరు.

"ఎక్స్‌ప్రెస్ సిబ్బంది న్యాయమైన కోర్కెలను యజమానులు అంగీకరించడం ద్వారానూ సిబ్బందితో "ఆంధ్రప్రభ"ను విజయవాడ నుంచి ప్రచురించడానికి యజమానులు అవకాశం కల్పించగల పక్షంలోను విజయవాడ నుంచి "ఆంధ్ర ప్రభ"ను నిర్వహించడానికి నేను సంతోషంతో విజయవాడ రాగలను."

## మద్రాసులో గొప్ప ఊరేగింపు

15 వేల మందితో

మద్రాసు, మే 12

ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభల్లోనిసిబ్బంది పోరాటాన్ని బలపరుస్తూ నేడిక్కడ వివిధ కార్మికసంఘాల సంయుక్త యాజమాన్యాన 15 వేల మందితో బ్రహ్మాండమైన ఊరేగింపు, బహిరంగ సభ జరిగాయి. కమ్యూనిస్టు ప్లాన్ మెంటు సభ్యులు శ్రీ కె. టి. కె. తంగమణి, రైల్వే కార్మికనాయకుడు గురుమూర్తి, మద్రాసునగర కమ్యూనిస్టు నాయకుడు ఎ. ఎస్. కె. అయ్యంగార్లు ఊరేగింపుకు నాయకత్వం వహించారు.

మద్రాసు ఎలెక్ట్రికల్ కార్మిక సంఘం, మద్రాసు లేబరుయూనియన్ స్పెన్సరు వర్కర్ల యూనియన్, హార్బరువర్కర్ల యూనియన్ మొదలగు సంఘాల యాజమాన్యాన పెద్ద పెద్ద ఊరేగింపులు, 'ఆంధ్రప్రభ' యజమాని గోయెంకా ఇంటిముందు ప్రదర్శనలు జరిగాయి. దిక్కులు పిక్కటిల్లేలాగ నినాదాలిచ్చారు.

## విజయవాడలో ప్రదర్శనలు

విజయవాడ, మే 12

మద్రాసులోని ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్ సిబ్బందికి యజమాని శ్రీ రామనాథ గోయంకా తలపెట్టిన అన్యాయాన్ని ప్రతిఘటించటానికి, ఆ పత్రికలలో పనిచేస్తున్నవారు నిన్న సాయంత్రం విజయవాడలో కూడా ఉద్యమం ప్రారంభించారు.

మద్రాస్ జర్నలిస్టుల యూనియన్, ఎక్స్‌ప్రెస్ పత్రికల కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ వర్కింగు జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యాన, ఇక్కడ గాంధీనగరంలో తాలూకా ఆఫీసు దగ్గర 'ఆంధ్రప్రభ'కు గోయంకా కుమర్చిన భవనం ముందు నిన్న సాయంకాలం బెండాలు, గోయంకా అన్యాయాలను ఖండిస్తూ వ్రాసిన అట్టలూ పుచ్చుకొని నినాదాలిస్తూ సుమారు రెండు గంటల సేపు ప్రదర్శనం జరిపారు. ప్రదర్శనం ప్రారంభమయిన కొద్దిసేపటికే నగర గ్రేడ్ యూనియన్ కౌన్సిల్, ఆంధ్ర రాష్ట్ర ప్రెస్ వర్కర్స్ యూనియన్, కృష్ణా జిల్లా యూనియను అధ్వర్యాన 500 మంది పైచిలుకు కార్మికులు వచ్చి చేరి, ఎక్స్‌ప్రెస్ సిబ్బందిపట్ల తమ సానుభూతిని ప్రదర్శించారు వారిపోరాటాన్ని పూర్తిగా సమర్థించగలమని నినాదాలతో నినదీకరించారు. 'ఆంధ్రప్రభ' అక్రమ ప్రచురణను నిరోధించాలి. '700 మంది - కార్మికుల పోరాటాన్ని ప్రజలంతా బలపర్చాలి', 'గోయంకా అక్రమాలు నశించాలి', 'బినామీ కంపెనీలను ప్రభుత్వం రద్దు చేయాలి' అన్న నినాదాలతో దిక్కులు ప్రతిధ్వనించాయి.

### "విజయవాడ నుండి ప్రచురణకువ్యతిరేకంకాదు"

గోయంకా అక్రమాలకువ్యతిరేకంగా ఎక్స్‌ప్రెస్ సిబ్బంది ప్రారంభించిన పోరాటం, యావద్భారత కార్మికవర్గానికి సంబంధించిన అత్యంత ప్రధాన సమస్యపై జరుగుతున్నదనీ, యజమానులు చిత్తంవచ్చినట్లు కంపెనీలను విచ్ఛిన్నంచేసి, కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడే అవకాశం వుండటమా, వూడటమా అన్నది దీనితో తేలవలసి వున్నదనీ ప్రదర్శనం చివరలో మద్రాస్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు, 'ఆంధ్రప్రభ' న్యూస్ ఎడిటరు అయిన శ్రీ ఎం. వి. యస్. శాస్త్రి వివరించారు. 'ఆంధ్రప్రభ' పక్షమంగా విజయవాడనుంచి ప్రచురణ కావటానికి ఉద్యోగులూ, కార్మికులూ ఎంతమాత్రం వ్యతిరేకులు కారనీ, విజయవాడ నుంచి ప్రచురణ అనే నెపంతో సిబ్బంది కడుపులపై కొట్టడానికి గోయంకా బినామీ కంపెనీ ఒకటి పెట్టి, బూటకం ప్రారంభించినందున, దానిని వారు ప్రతిఘటిస్తున్నారనీ తేట తెల్లం చేశారు. ఈ పోరాటంలో ఈ సిబ్బందికి విజయవాడ పౌరులు, కార్మిక సోదరులు పూర్తిగా తోడ్పడాలని అర్థించారు.

## బొంబాయి పత్రికా రచయితల ఖండన

బొంబాయి, మే 12

ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ లిమిటెడ్ మేనేజిమెంటు చర్యను ఖండిస్తూ బొంబాయి పత్రికా రచయితల సంఘం వారాశ తీర్మానం చేశారు.

మేనేజిమెంటు తన నిర్ణయాన్ని ఆచరణలో పెట్టకూడదని కోరుతూ ప్రదర్శన, సమ్మె జరపాలనికూడా నిర్ణయించారు.

ఇందుకుగాను కార్యనిర్వాహకవర్గం వారు ఒక కార్యాచరణ సమితిని ఏర్పాటు చేశారు. దీనికి శ్రీ కె. డి. ఉమ్రిగర్ కన్వీనర్‌గా వుంటారు.

భారతీయ పత్రికా రచయితల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. నరసింహన్ ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల పోరాటానికి విరాళాలివ్వాలని ఒక విజ్ఞప్తి చేశారు.

## రంపపు పొట్టులో నుండి గ్లూకోజ్

సోవియట్‌లో పరిశోధన ఫలితం

మాస్కో, మే 11

రంపపుపొట్టులోనుంచి గ్లూకోజ్‌నీ, గ్లిజరిన్‌నీ తయారుచేయడం సోవియట్‌లోని లాట్వియా రిపబ్లిక్ అటవీ పరిశోధక సంస్థకు చెందిన విజ్ఞానశాస్త్రవేత్తలు కనిపెట్టారు. వీరు కనిపెట్టిన పద్ధతి ప్రకారం ఒకటన్ను రంపపు పొట్టులోనుంచి 800 కిలో గ్రాముల గ్లూకోజ్, 140 విట్టగ్ల ఎథిల్ ఆల్కహాల్, పశుగ్రాసానికి పనికివచ్చే ఈస్టు 50 కిలోగ్రాములూ తయారు చేయవచ్చునని "టాస్" తెలిపింది.

## యుగోస్లావ్, అరబ్బు విదేశాంగ మంత్రుల రహస్య సంభాషణ

బెల్‌గ్రేడ్, మే 12

యుగోస్లావియా విదేశాంగమంత్రి జనరల్ కోచా పోపోవిక్ నిన్న ఐక్య అరబ్బు రిపబ్లిక్ విదేశాంగమంత్రి డాక్టర్ మహమ్మద్ ఫౌజీతో రహస్య సంభాషణలు జరిపారు ఈ సంభాషణలు ఆస్ట్రియా సరిహద్దు సమీపంలో ఒక చోట జరిగాయని అధికారరీత్యా ప్రకటించారు తమ రెండు దేశాల పరస్పర సంబంధాలను గురించీ, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులను గురించీ వీరిద్దరూ మాట్లాడుకున్నారని అధికార ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుతం జెరీబాలో జరుగుతూన్న అగ్రరాజ్య విదేశాంగమంత్రుల సమావేశం, ఇంకా విస్తృత ప్రాతిపదికపై జరిగే సమావేశానికి దారితీసినట్లయితే అందులో తటస్థ దేశాల పాత్రను గురించికూడా వీరు మాట్లాడుకుంటారని అనుకుంటున్నారు. ఈ విషయమై టితో ఈజిప్టు నాజర్, నెహ్రూ, సోకర్నోలకు జాబులు రాశారు.

## అసిఫ్‌నగర్ ఉప ఎన్నికలో కాంగ్రెసు ఓటమికి ప్రజల అమితోత్సాహం

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, మే 12

అసిఫ్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయినందుకు నిన్న వేలాది ప్రజలు ఉత్సవం జరుపుకున్నారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారి విజయసూచకంగా నగరంలోని వివిధ ప్రాంతాలగుండా బ్రహ్మాండమైన ఊరేగింపు లేవదీశారు. ఈ ఊరేగింపు దాదాపు 10 గంటలపాటు సాగింది. ఊరేగింపు చార్మినార్, ధూల్‌పేట, అగాపురం, నాంపల్లి, అసిఫ్‌నగర్, కార్వాన్‌ల గుండా సాగిపోయింది.

కొన్నిచోట్ల ఊరేగింపులో 15 వేల మంది ప్రజలకరకు పాల్గొన్నారు ఈ సందర్భంలో చాలసేపు ట్రాఫిక్ బంద్ అయింది.

"హిందూ- ముస్లిం ఐక్యత జిందాబాద్", "హామపక్షాల ఐక్యత వర్ధిల్లాలి" మున్నగు నినాదాలు ఊరేగింపు సాగినంతసేపూ మిన్ను ముట్టాయి. దారిపొడుగునా శ్రీ రామచంద్రరావుగారికి ప్రజలు అభినందన పరంపర లందజేశారు. ముఖ్యంగా ముస్లిం ప్రాంతాల్లో ఆయనకు మరింత స్వాగతం లభించింది. ఎన్నిక సమయంలో కాంగ్రెసుపార్టీవారు లేవనెత్తిన తుల ప్రచారానికి ఈ స్వాగతం ఒక జవాబుగా ప్రజలంతా భావిస్తున్నారు

అధికధరలకు, జంటనగరాలలోని నిరుద్యోగ సమస్యకు బాధ్యులైన పాలకవర్గపార్టీ కాంగ్రెసు ఓటమికి ప్రజలంతా మహోత్సాహంగా వున్నారు.

కాంగ్రెసు అభ్యర్థిపై స్వతంత్ర అభ్యర్థి విజయం ప్రజల మనోభావాలకు, కాంగ్రెసు విధానాల వైఫల్యానికి చక్కటి నిదర్శనమని స్థానిక పత్రికలు సంపాదకీయ వ్యాఖ్యలు వ్రాశాయి.

హైద్రాబాద్ నగరకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్ర ఒక ప్రకటన చేస్తూ, అసిఫ్‌నగర్ ఎన్నికలో దోహదకమైన ప్రజాతంత్రవర్గాల ఐక్యత ప్రజా సమస్యల్ని పరిష్కరించడంలో యింకా బలోపేతం కాగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు

### ఆంధ్రకే ఆదర్శమైన మార్గం చూపెట్టిన అసిఫ్‌నగర్ ప్రజలు

శ్రీ గౌతు లచ్చన్న అభినందన

విజయవాడ, మే 18

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ముఖ్య అనుచరులలో ఒకరైన మాజీమంత్రి శ్రీ వి. బి రాజు స్థానానికి నిలబెట్టబడిన కాంగ్రెసు అభ్యర్థిని వోడించినందుకు ఆంధ్ర రాజధానిలోని అసిఫ్‌నగర్ నియోజకవర్గ ప్రజలను అభినందించుకూ డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్నగారు నేడొక ప్రకటన చేశారు.

సంజీవరెడ్డిముఠా అనుసరించినఎన్నికల ఎత్తుగడలకు, ప్లాట్‌లకు అసిఫ్‌నగర్ నియోజకవర్గ వోటర్లు మోసపోనందుకు శ్రీ లచ్చన్నగారు తన సంతోషాన్ని వెల్లడించారు.

ఈ ఎన్నికలో విజయం పొందిన శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారికి శ్రీ లచ్చన్నగారు అభినందనలను తెలియజేశారు.

సంజీవరెడ్డి మంత్రివర్గం అనుసరించుతున్న ప్రజాతంత్ర విరుద్ధమైన పద్ధతులకు నిరసన తెలిపి ఆంధ్రప్రదేశ్ కంతటికీ ఆదర్శమైనమార్గాన్ని చూపెట్టారని అసిఫ్‌నగర్ ప్రజలను ఆయన శ్లాఘించారు.

### టెండరు నోటీసు

తెనాలి తాలూకా అమృతలూరు పంచాయితీలో యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకుగాను సీలుచేసిన టెండర్లు ది 15—5—59 న సా॥ 4 గంటలకు పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడును. అదేతేదీ సా॥ 4-30 గం॥ కు టెండర్లు తెరవబడును. యీక్రింద నిర్ణయించిన డిపాజిటు కట్టి టెండర్లు పంపుకోవలెను. వివరములు పంచాయితీలో తెలిసికొనవచ్చును.

| పనియొక్క వివరము | ఎస్టిమేటు | 100 కి ధరావతు |
|---|---|---|
| (1) మాదిగపల్లి రెండవ బజారు రబ్బిష్ చేయుట. | రూ 590/- | రూ 30/- |
| (2) మాదిగపల్లి 6 వ బజారు రబ్బిష్ చేయుట. | రూ 800/- | రూ 40/- |
| (3) వెలువోలు వారిగృహముల చేయుట. | రూ 730/- | రూ 36-50/- |
| (4) ఓలాటి రాంభొట్లు యింటివద్ద నుండి కొనేటి బావివరకు రబ్బిష్ చేయుట. | రూ 145/- | రూ 7-50- |
| (5) ఓలేటి రాంభొట్లు యింటివద్ద నుండి సంస్కృత పాఠశాలకు పోవు రోడ్డు వరకు పట్టిలో రబ్బిష్ చేయుట. | రూ 810/- | రూ 40/- |

(సం) పి. హెచ్. తిరిపాలు
కార్యనిర్వాహక అధికారి
8—5—59.


నాగుకరణ్

ప్రత్యేకమైన రకరకపు
మనోహరమైన అద్దరములు
ఆకర్షణీయమైన రంగులు
పాలిష్డ్ ఫ్లేమింగ్
ఆధునికమైన షూలు

అందుచే
మీరు
SRM
బట్టలనే
ఎన్నుకొంటారు

ఈ దిగువ
రంగులలో
లభించును
మల్లులు
పాప్లిన్‌లు
వాయిల్స్
పూర్తి వాయిల్స్
లినెన్
కేంబ్రిక్ మరియు
చేతి రుమాళ్లు

* జాగ్రత్తముంకోండి
ప్రతి ఒక్కరికి నచ్చే SRM
బట్టలు దొరుకుతున్నాయి

ప్రథమతేజి

SRM

శ్రీ రామ్ మిల్స్
లిమిటెడ్
పెద్దనగర్ రోడ్డు,
బొంబాయి 13

SRM 58-2D-TE EVEREST



## నేషనల్-ఎక్కో

మోడలు - 722
వినుటకు ఎంతో యింపైన రేడియో!

గోధుమ రంగులో చక్కని మహాగని క్యాబినెట్‌లో ఉన్న యీ సొగసైన మోడలు అదే రకపు రేడియోలలో సాటిలేనిది!

ఏ నేషనల్ - ఎక్కో వ్యాపారివద్దనైనా దానిని నేడే వినండి ఈ మోడలు మీకు నిశ్చయముగ నచ్చుతుంది!



మోడలు 722 గోధుమ రంగు మహాగని క్యాబినెట్ 6 వాల్వులు 3 బ్యాండులు మోడలు ఎ 722 ఎసి సెట్ యు - 722 ఎసి/డిసి సెట్ బి - 722 5 వాల్వులు, 3 బ్యాండులు బ్యాటరీ సెట్ రు 335/- నెట్

స్థానిక పన్నులు అదనము

జెనరల్ రేడియో & అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
ఒప

# కరాచీ న్యాయవాద సంఘాధ్యక్షుని తొలగింపు

కరాచీ, మే 12

పాకిస్తాన్ ప్రభుత్వం ప్రజలకు ప్రాథమిక హక్కులు లేకుండా చేసింపంటూ ఈమధ్య విమర్శించిన కరాచీ న్యాయవాద సంఘాధ్యక్షుడైన లారీని అధ్యక్ష పదవినుండి తొలగించారు. న్యాయవాద సంఘానికి మరో నూతన అధ్యక్షుణ్ణి ఎన్నుకొన్నారు. కొత్త అధ్యక్షునిపేరు హసన్‌అలి రహమాన్. లారీ చేసిన విమర్శపై, పాకిస్తాన్ పత్రికలు తీవ్రమైన దాడి సాగిస్తున్నాయి.

# ఉమ్మడి పోలీసు దళం ఏర్పాటు

## హైద్రాబాద్‌లో చర్చలు

హైద్రాబాద్, మే 12

ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు ఉమ్మడి పోలీసు శిక్షణాన్ని ఏర్పాటు చేయడం గురించి నేడిక్కడ ఈ మూడు రాష్ట్రాల ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సమావేశంలో చర్చలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళలతో కూడిన దక్షిణ మండల సమితి ఈ మూడు రాష్ట్రాల, మైసూరుతో సహా పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్స్‌తో ఈ రాష్ట్రాలకుఉమ్మడి పోలీసుదళాన్ని నిర్మించడానికి ఒక పథకం రూపొందించవలసిందిగా ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలు ఈ పథకానికి సముఖత వెల్లడించగా, ప్రస్తుతం ఈ పథకంలో చేరే ఉద్దేశం తనకులేదని కేరళ రాష్ట్రం తెలియజేసింది. అందువల్ల ఈ మూడు రాష్ట్రాల పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్స్ చర్చలు జరిపారు. రేపు కూడా చర్చలు కొనసాగుతాయి.

# విద్యాబోధనకు భంగం కల్గించవద్దు

## కేరళ ప్రజలకు రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

తిరువనంతపురం, మే 12

కేరళలో ఆయా ప్రాంతాలలో కాలేజీలు, పాఠశాలల విద్యాబోధనకు భంగం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ ఉపాధ్యాయులకూ, విద్యార్థులకూ, సరేక్షకులకూ విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంలో రాష్ట్ర కమిటీ చేసిన తీర్మానం నేడు పత్రికలకు విడుదల చేయబడింది.

ప్రయివేట్ మేనేజ్‌మెంట్లు ఇస్తామని తీసుకొన్న వైఖరి సరిఅయింది కాదని, జాతీయ విరుద్ధమైనదని, కనుక దానిని విడనాడాలని కోరింది.

కేరళ విద్యాపద్ధతిని ప్రభుత్వం ఉపసంహరించు కొనకపోతే పేరెంట్స్ ఆందోళనల అనంతరం స్కూళ్లు తెరవకూడదని ప్రయివేట్ స్కూళ్ల మేనేజర్ల సంఘం కూడ నిశ్చయించిన విషయం పాఠకులకు విదితమే

రాష్ట్రంలో అరాజక పరిస్థితులను సృష్టించడానికి జరిగే ప్రయత్నాలను అడ్డుకోవడంలో పార్టీ సభ్యులు, ప్రజా స్వామిక భావాలు కలవారు అందరూ జాగరూకతతో వుండాలని, శాంతియుత వాతావరణం ఏర్పడేట్లు తమ కార్యకర్తలు ప్రయత్నించాలని కమ్యూనిస్టుకమిటీ కోరింది.

పరిస్థితిని చక్కబరచడానికి ధైర్యముతో ముందుకు వచ్చినప్పుడు ప్రభుత్వానికి ప్రజల సహకారం లభించగలదనే ఆశాభావం వెలిబుచ్చింది.

పంజాబ్‌లో హిందీకి సముచిత స్థానం లభించే విషయమై ప్రధానితో చర్చించడానికి స్వామి రామేశ్వరానంద్ సరస్వతీ అధ్యక్షతన ఒక ప్రతినిధివర్గం ఢిల్లీ రానున్నది.

# కర్ణాటక రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మహాసభ

బెంగుళూరు, మే 11

కర్ణాటక రాష్ట్ర కమ్యూనిస్టు మహాసభ ఇటీవల కోలార్‌లో మూడు రోజులపాటు జరిగింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి సుమారు వంద మంది ప్రతినిధులు వచ్చి మహాసభ చర్చల్లో పాల్గొన్నారు

మంగళూరులో 20 సంవత్సరాలుగా కమ్యూనిస్టుగావుంటూ కార్మికవర్గం కోసం పనిచేస్తున్న శ్రీ కిన్నెస్ సోన్స అరుణపతాకాన్ని ఎగురవేస్తూ రాష్ట్రంలో బలమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మించాలని కార్యకర్తలకు ఉద్బోధించారు.

మహాసభలో కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం తరఫున శ్రీ పి రామమూర్తి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను మహాసభలో కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొన్నారు.

యేడాదిలో రాష్ట్రపార్టీ సభ్యత్వాన్ని 5000 వరకూ పెంచాలనీ, అలాగే కిసాన్ సభ, ట్రేడ్ యూనియన్ల సభ్యత్వాన్ని తగినంతగా పెంచాలనీ నిర్ణయం తీసుకొన్నారు.

49 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర సమితిని ఎన్నుకొన్నారు. 15 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు ఏడుగురు సభ్యులతో సెక్రటేరియట్ ఏర్పడింది

శ్రీయస్. యల్. ఉపాధ్యాయ రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు

కార్యవర్గ సభ్యులు పేర్లివి యమ్. యస్. కృష్ణన్, వై ఆర్. సత్యనారాయణ, వి. కృష్ణశెట్టి, ఎ. కాంతారామ్‌పాయి, యస్. సావరదాస్, యమ్. సి. నరసింహం, బి బిక్కిలయ్య, బి యస్. మల్లప్ప, అబ్దుల్ కరీమ్, యస్. కె. ఉపాధ్యాయ, వి. యమ్. గోవిందన్, యమ్ యస్. రామారావు, యస్. సూర్యనారాయణరావు, సి. ఆర్. కృష్ణరావు

సి. బి. మోనయ్య, సింప్సన్‌సోన్స, డాక్టర్ యమ్ యస్. శాస్త్రిగార్లతో ఒక కంట్రోలు కమిషన్‌ను ఎన్నుకొన్నారు.

# ఇరాక్‌కి ఆయుధాలు

## బ్రిటన్ వైఖరి

లండన్, మే 11

ఇరాక్ రిపబ్లిక్‌కి "తగుమాత్రం సంఖ్యలో" ఆయుధాలను - టాంకులనూ బ్రిటిష్ కంపెనీలు ఎగుమతి చేయడాన్ని అనుమతిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం తన సంసిద్ధత తెలిపింది. కొన్ని విమానాలను కూడా ఎగుమతి చేయడానికి అనుమతిస్తానన్నది. నేడు కామన్సుసభలో ప్రశ్నోత్తరాల సమయంలో విదేశాంగశాఖలోని మంత్రులతో ఒకరు యీవిషయాన్ని తెలియజేశారు. తమ సంసిద్ధతను ఇరాక్ ప్రభుత్వానికి తెలియజేశామన్నారు.

ఇరాన్‌రాజు ఇటీవలలండన్‌కు వచ్చినప్పుడు ఆయనతో కూడా ఈ విషయాన్ని చర్చించామనీ, ఆయనా, ఆయన సలహాదారులూకూడా ఇందుకు సమ్మతించారని తెలిపారు.

ఇరాక్‌కి ఈ విధంగా ఆయుధాలు సప్లయి చేయడం మంచిది కాదేమో అనే అనుమానాన్ని లేబరు సభ్యులు వెలిబుచ్చారు

ఇరాక్ ప్రభుత్వం పూర్తిగా కమ్యూనిస్టు ప్రభుత్వంగా మారిపోవడం లేదా అని ఇమాన్యుయల్ షిన్‌వెల్ ప్రశ్నించారు.

ఇరాక్ కమ్యూనిస్టు రాజ్యంగా మారిపోతున్నదనే వాదనను స్వీకరించేయుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని మంత్రి సమాధానం చెప్పారు.

ఇరాక్‌కి ఆయుధాలు పంపేందుకు తన సంసిద్ధతను బ్రిటిష్ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి కూడా తెలియజేసిందన్నారు

# మెండరు నోటీసు

సామర్లకోట మున్సిపాలిటీకి 1959-60 సంవత్సరానికు కాబడిన స్టేషనరీ సామానులు, మరియు ప్రింటింగు పనులకు సామర్లకోట మున్సిపలు కమీషనరుగారిచే తి 20-5-59 వ తేదీ మధ్యాహ్నం 3 గం॥ వరకు సీలుచేసిన టెండర్లు నిర్ణీతఫారములో కోరబడుచున్నవి. సదరు టెండర్లు అతికోలున 6 గం॥లకు తెరవబడును. టెండరు ఫారం 1కి రు 0.25 న. పై. చొప్పున చెల్లించి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ప్రతి 1కి రు 50/- ల చొ॥ డిపాజిట్టుకట్టి సదరు రశీదు టెండరుతో జతపర్చవలెను. ఇతర వివరములు, విచారణ కొరువారు స్వంత చిరునామాతో శక్తవత తమ పోస్టేజితో జతపరిచి మున్సిపలు ఆఫీసునుండి పొందవచ్చును.

కమీషనర్,
సామర్లకోట మున్సిపాలిటీ.

# శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ

తిరుపతి, మే 8

1959 మార్చి, ఏప్రిల్ నెలల్లోజరిగిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారి పరీక్షల్లో దిగువ నంబర్లవారు కృతార్థులయ్యారు

## బి. ఎస్. సి. (ఆనర్సు)

పార్టు 2

బ్రాంచి 2 - కెమిస్ట్రీ, ప్రథమ శ్రేణి 10, 16

ద్వితీయశ్రేణి 11 నుండి 15, 17

బ్రాంచి 3 - జువాలజీ

ప్రథమశ్రేణి లేదు.

ద్వితీయశ్రేణి 18 19 21 నుండి 25.

తృతీయశ్రేణి. 20 మాత్రం.

## యం. ఏ. (ఆనర్సు)

సిలాగఫీ (బ్రాంచి—సైకాలజీ)

ప్రథమశ్రేణి లేదు.

ద్వితీయశ్రేణి 1, 2

ఎకనమిక్స్ ప్రథమశ్రేణి లేదు.

ద్వితీయశ్రేణి: 4, 5

3వ నంబరు ఫలితం తర్వాత ప్రకటించబడుతుంది

## యం. యస్. సి.

ఫిజిక్స్ ప్రథమశ్రేణి 1, 3.

ద్వితీయశ్రేణి. 2, 4

మాథమాటిక్స్

ప్రథమశ్రేణి 9 నుండి 13.

# ఈ సంవత్సరాంతానికే ఆంధ్రలో పారిశ్రామిక ఎస్టేట్ల నిర్మాణం పూర్తికావాలి

## కేంద్ర పరిశ్రమల మంత్రి సలహా

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, మే 11

పారిశ్రామిక ఎస్టేట్లను నెలకొల్పేపథకాన్ని ఈ సంవత్సరాంతంలోనే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అమలుజరిపేలా ప్రయత్నించాలని కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ మనూభాయి షా నేడిక్కడ చెప్పారు.

శ్రీ షా 13వ అఖిలభారత లఘు పరిశ్రమలబోర్డు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ పై విధంగా సలహాయిచ్చారు ఈ సమావేశానికి దేశమంతటినుండి అధికారులు హాజరైనారు.

అంతకుముందు ఆంధ్ర ప్రదేశ్ సహకార మంత్రి శ్రీ మొహిదీనజాన్ జంగ్ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

తరువాత శ్రీ షా ప్రసంగిస్తూ, పారిశ్రామికంగా వెనుకబడ్డ ప్రతిజిల్లా, ప్రతి ప్రాంతమూ పారిశ్రామీకరణ రంగంలో తగు నిర్మాణ దక్షతను, అభివృద్ధిని సాధించకపోతే, మొత్తం దేశమంతా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం సాధ్యంకాదన్నారు.

జపాన్‌లోమూడిరిగా అధికసంఖ్యాక ప్రజలకు ఉద్యోగ వసతికల్పించడానికి లఘు పరిశ్రమలెంతో అనువుగా వుండడంవల్ల కృతీయ ప్రణాళికలో ఈ అంశానికే ఎక్కువ ప్రాధాన్యత యివ్వడం జరుగుతుందని శ్రీ షా తెలియజేశారు. తృతీయ ప్రణాళికా కాలంలో దేశంలోని వివిధప్రాంతాల అభివృద్ధి సమానస్థాయిలో జరుగవలసిందేగాని ఒక ప్రాంతానికి మరో ప్రాంతానికి మధ్య అభివృద్ధిస్థాయిలో భేదముండకుండా శ్రద్ధవహించాలన్నారు.

శ్రీ షా యింకా యిలా చెప్పారు. ప్రతి రాష్ట్రంలోనూ అంటే రాష్ట్రాల స్థాయిలోను, జిల్లాల స్థాయిలోను లఘుపరిశ్రమలను అభివృద్ధి గావించడానికి తగువిధంగా సాంకేతిక, పరిపాలనా బలగాన్ని, చక్కటి నిర్వహణను పొందుపరచుకోవాలి అలాగే ప్రతి పట్టణంలోను, గ్రామాలలోను ఉండే స్థానిక పెట్టుబడిదార్లు "లఘు పరిశ్రమల మండలాలు"గాను, సంఘాలుగాను ఏర్పడి ఆర్థిక స్తోమతను కల్గివుంటే ఆర్థికాభివృద్ధి స్థాయిలో ప్రస్తుత అసమానతలను ఒకటి రెండు దశాబ్దాలలోనే అధిగమించగల్గుతామని ఆయన నొక్కి వక్కాణించారు.

అందుచేత, తృతీయ ప్రణాళికలో లఘు పరిశ్రమల అభివృద్ధికై యిప్పటికంటే ఎక్కువ ధనాన్ని మంజూరు చేయవలసిందిగాను, ఈ హెచ్చు మొత్తాన్ని ప్రధానంగా బడుగు జిల్లాలకు, బడుగు ప్రాంతాల పారిశ్రామికాభివృద్ధికి వినియోగించాలనిలఘుపరిశ్రమలబోర్డుడిమాండు చేయగలదనికూడా శ్రీ షా తెలియజేశారు ప్రతిరాష్ట్రంలోని ప్రభుత్వ పారిశ్రామికశాఖలు జిల్లాల, రాష్ట్రాల స్థాయిలో ఎక్కువ చొరవతీసుకుని లఘుపరిశ్రమలను పెంపొందించి వాటి అభివృద్ధికి దోహదం చేయవలసిన సమయం ఆసన్నమైనదని మంత్రి రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యిచ్చారు.

అనేక లఘుపరిశ్రమలు విదేశాల నుండి దిగుమతిఅయ్యే యంత్రాలు, యంత్రపరికరాలకు సంబంధించిన ముడి సరుకుమీదనే ఆధారపడ్డంలేదని కూడా శ్రీ షా తెలియజేశారు. అందు చేతనే లఘు పరిశ్రమల విషయంలో విదేశీ మారకం యిబ్బందులను ఎదుర్కోలేదన్నారు. యంత్రాలు, యంత్ర పరికరాలకు సంబంధించిన చిన్న చిన్న పనిముట్లు, తదితర సామాగ్రి మనదేశంలోనే తయారవుతున్నాయన్నారు అలాగే బాగా అభివృద్ధిచెందిన చేనేత, చేతి వృత్తులు, పీచు సరుకులు, రంగులు, ఖాదీ, పత్తి, సిల్కుగుడ్డలు, తేలిక యింజనీరింగ్ పరికరాలకు సంబంధించిన పరిశ్రమల అన్నింటికి ఎగుమతి అవకాశాలు ఆధారంగా వున్నాయన్నారు అంటే వీటిని తగు అవసరమైన విదేశీ మారకాన్ని సంపాదించుకోవడానికి అనువైన కుర్చులుగా మార్చుకోవచ్చునని మంత్రిగారన్నారు.

పరిశ్రమల స్థాయిలో పెరుగుదల, ఉత్పత్తి అయిన సరుకుల నాణ్యతపై దృష్టిని కేంద్రీకరించడం నేడెంతో అవసరమని ఆయన చెప్పారు.

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు స్వాగతోపన్యాసమిస్తూ, లఘు పరిశ్రమలను స్థాపించే విషయంలో పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలకే కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలని, తగు ఆర్థిక సహాయం చేయాలని సూచించారు.

దక్షిణాదిలోనూ ప్రస్తుతానికి ముసాయిదా విడిచి బయటకు ఎక్కడికీ పోళ్ళరని వార్త.

భారత వైమానిక దళానికి చెందిన మెడికల్ పేరాట్రూప్ దళాలకు త్వరలోనే ఒక మహిళ ఆధిపత్యం వహించనున్నది.

# కొల్లేటి బంజర్లను పేదలకే యివ్వాలి

## ఏలూరు తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ అభ్యర్థన

(విశాలాంధ్ర విలేఖరి)

ఏలూరు, మే 10

కొల్లేటి బంజర్లనుండి భూస్వాములను తొలగించి, ఆ భూములను పేదలకు యివ్వాలనీ, వారికి యింజన్లు, విత్తనాలు వగైరాల నిమిత్తం సహకార సంఘాలద్వారా పెట్టుబడిని యివ్వాలని ఏలూరు తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభలో అర్థించారు.

ఈ మహాసభ 7, 8 తేదీలలో సీతంపేటలో జరిగింది. జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావుగారు అధ్యక్షతవహించారు. 80 గ్రామాల నుండి 76 మంది ప్రతినిధులు పరిశీలకులు ప్రతినిధులు హాజరయ్యారు.

కార్యదర్శి పులవర్తి బిజయ్యగారు రిపోర్టు ప్రవేశపెట్టగా చర్చించి స్వల్ప సవరణలతో ఆమోదించారు

ప్రతినిధుల సభలో శాసనమండలి సభ్యులు శ్రీ చంకు అప్పారావుగారు మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికులు ఏ రాజకీయ దృక్పథం కలిగియున్నవారైనా ఒకే సంఘంలోచేరి విశ్వంగా పోరాడిన నాడే వారి హక్కులను సాధించుకోగలరని చెప్పారు. బీదలకు బంజరు భూములు దక్కకుండా భూస్వాములు కుతంత్రాలు చేస్తున్నందుకు, ప్రభుత్వయంత్రాంగానికి తొడ్పడుతున్నందుకు తీవ్రంగా విమర్శించారు దెందులూరు, పోణంగి, పూళ్ల, నాగులాపల్లి గ్రామాలలో బీదలు సాగుచేస్తున్న చెరువు బంజర్లను రాజకీయ బాధితులకు యివ్వటాన్ని తీవ్రంగా ఖండించారు.

రాష్ట్ర కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ గుంటూరు భాపనయ్యగారు మాట్లాడుతూ ప్రభుత్వం సక్రమమైన భూపంపక విధానాన్ని అమలు జరుపకుండా కాలయాపన చేస్తున్నందుకు విమర్శించారు. సంఘాన్ని బలపర్చుకోవలసిన అవసరం ఉందన్నారు.

రాత్రి జరిగిన బహిరంగసభలో అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావుగారు మాట్లాడుతూ సక్రమ భూసంస్కరణలు అయలంజరిపి మిగులు భూమిని వ్యవసాయ కార్మికులకు పంతివలదున వారి బీదరికం తొలగడానికు తక్షణ చేయగా అధికారులోర్పత్తికి, ఫలితాలు అదుపులో పెట్టుటకు మార్గాలేర్పడునని వివరించారు. మహాసభ నిర్వాహకులైన సీతంపేట వ్యవసాయ కార్మిక పెద్దలను కార్యకర్తలను అభినందించారు. అనంతరం నర్సాపురం వాలిబాలు బుర్రకథ చెప్పారు.

సభలో దిగువ తీర్మానాలను ఆమోదించారు.

బంజరు సాగుదార్లను తొలగించకుండా పాత సాగుదార్లకు 2 50 యకరాలు చొప్పున, కొత్తగా భూమి యిచ్చేవారికి ఒక యకరము చొప్పున యిచ్చుటకుబంజరు, జి ఓ.ను మార్చాలి. కొమిరేపల్లి, పూళ్ళ, నాగులాపల్లి గ్రామాలలోని బంజరుభూమి సాగు దార్లను తొలగించి రాజకీయ బాధితులకు ఇచ్చే ప్రభుత్వ ప్రయత్నం అక్రమమైనది. బీదలైన పాత సాగుదార్లకే యివ్వాలి.

కొల్లేటి బంజర్లనుండి భూస్వాములుగావున్న యింజనుదార్లను తొలగించి భూమిలేని పేదలకిస్తూ కొల్లేటిని సాగుచేస్తున్న బీదలకు యింజను, విత్తనాల వగైరాల నిమిత్తం సహకార సంఘాల ద్వారా పెట్టుబడిని ప్రభుత్వంఇవ్వాలి.

యిండ్ల స్థలాల విషయంలో ఇప్పుడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చాలా జాప్యానికి కారణమవుతూంది. అందుచేత ఈ పద్ధతులను మార్చి వెంటనే యిండ్ల స్థలాలను మంజూరు చేయుటకు తగుచర్యలు తీసుకోవాలి. కీల్డు లేబర్ కో ఆపరేటివ్ సొసైటీల స్థాపన కొరకు వ్యవసాయ కార్మికులు చేసుకొన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి రిజిష్టరు చేయాలి. సహకార పరపతిసంఘాలలో వ్యవసాయకార్మికులకు పరపతిసౌకర్యం ఎక్కువచేయాలి

## కొల్లేటి లంకల సమస్య

కొల్లేటి మధ్యలో యం. 800 గా వున్న మొగలేశ్వరి లంకను శ్రీ గారపాటి చినకనకయ్యగారు ఆక్రమించుకొని ఫలితాన్ని తానే అనుభవించుకుంటూ బీదలైనపాలకూడెంవ్యవసాయ కార్మికులకు సొసైటీకి దక్కకుండా చేస్తున్నారు. గత సంవత్సరం రెండవ పంటకు సంబంధించిన భూమిని ఈ లంకలో 50 యకరాలు మాత్రమే మంజూరు చేశారు. ఈ సంవత్సరం మొదటిపంట సాగు నిమిత్తం దరఖాస్తు చేసుకొన్నారు. కనకయ్యగారు వీరికి భూమి దక్కకుండా చేయుటకు దూర ప్రాంతాలనుండి మనుష్యులను తెచ్చి, ఒక నామమాత్ర పుఫీల్డు లేబరు సొసైటీని అడ్డుపెట్టుకొంటు తరాల వారికి భయంకరమైన అనర్థాలు తెచ్చిపెట్టాయని బెవాన్ అన్నారు. లక్షలాది యితర మానవుల క్షేమాన్ని బలితీసుకుంటూ మన స్వార్థాన్ని చూచుకోవడం అవినీతికరమని ఆయన విమర్శించారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వస్త్ర పరీక్షలను లేబరు ప్రభుత్వం పునరుద్ధరించదన్నారు.

టిబెట్టులో చైనా అనుసరిస్తున్న విధానం తనకు నచ్చలేదన్నారు.

చైనాకు ఐ. రా. సలో స్థానం లేకుండా చేసిన తర్వాత, ఆ దేశం తతమ్మా ప్రపంచాన్ని మాత్రం గొర విస్తుందని ఏ విధంగానూ అనుకోరాదని అన్నారు.

బ్రిటనులో అమెరికా ప్రభావం చాలా ఎక్కువగా ఉందని ఆయన అన్నారు.


6 వ వారం

నేడే చూడండి!

"ముల్లోక నాయకుడైనా,
మురికి గుంటలోపడి దొర్లినా,
బిడ్డబిడ్డే" —
"కాశీ కాలతపస్వి వాడిలో
కళంకాన్నిచూడు నే చూచేది -
అది నాకళ్ళకు కనిపించదు"—
— విశ్వంధరరాజ్రి

కారదా వారి
జయభేరి
కథ:కళ్ళు..పి.పుల్లయ్య గారు
సంగీతం: ఎ.ఎం.రాజా

మే 22 విడుదల

విశ్వరూపా వారి

కూతురుకాపురం

నిర్మాత..శేషగిరిరావు
కెమెరా...లక్ష్మణగోరే
దర్శకుడు..శోభన్‌రావు
సంగీతం..రమేష్‌నాయుడు

పంపిణీదారులు..ఆంధ్ర,నైజాం:శ్రీధర్ పిక్చర్సు
పేడెడ:భాస్కర్ పిక్చర్సు,మైసూరు:చక్రియా